

సోడి శనేష్ తల్లి (పాలచెలిమ, దంతెవాడ జిల్లా)



దూది పొజ్జాల్ అక్క, తల్లి, తండ్రి (గట్టంపాడు, దంతెవాడ జిల్లా)



(సింగనమడుగు ఘటనపై నిజనిర్ధారణ నివేదిక)



గ్రీన్‌హంట్



పద్దెం దేవాల్ కుటుంబం (గట్టంపాడు, దంతెవాడ జిల్లా)



దూది అడమాల్ తండ్రి, తల్లి, భార్య (పాలచెలిమ, దంతెవాడ జిల్లా)



మాడివి దేవాల్ తల్లి, కొడుకులు (సింగనమడుగు, దంతెవాడ జిల్లా)



తునికి సిన్నాల్ (రామకృష్ణ) కుటుంబం (పాలచెలిమ, దంతెవాడ జిల్లా)

క్ర.సం	పేరు/వయస్సు	గ్రామం	జిల్లా	ఘటన జరిగిన తేది	చంపిన స్థలం	చంపిన తీరు
41.	కలుము గంగి	పూజారికాంకేర్	”	”	పూజారికాంకేర్	అత్యాచారంచేసి చంపారు ఎన్‌కౌంటర్‌గా ప్రకటించలేదు
42.	మరొక మహిళ	”	”	”	”	”
43.	ముసాకి చుక్కా	గుంజూరు	”	”	గుంజూరు	పట్టుకొని కాల్చి చంపారు
44.	మరొక యువకుడు	”	”	”	”	”



గ్రీన్‌హంట్ పేరుతో అమాయక ఆదివాసీలపై సాగుతోన్న వేట

కోబ్రాల కాటుకు బలైపోయిన ఆదివాసీలు

(సింగనమడుగు ఘటనపై నిజనిర్ధారణ నివేదిక)

వామపక్ష తీవ్రవాదమే దేశం ముందున్న పెను సవాల్‌గా ప్రచారం చేస్తూ, మావోయిస్టు పార్టీ అణచివేతే లక్ష్యంగా పాలకవర్గాలు నిర్బంధాన్ని రోజు రోజుకూ తీవ్రతరం చేస్తున్నాయి. అందులో భాగంగా ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో తలపెట్టిన భారీ దాడి దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా వుంది. పాలకవర్గాలు దేశవ్యాప్తంగా తలపెట్టిన దాడిలో భాగంగా ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యం ప్రాంతంలో చేపట్టిన అణచివేత చర్యకు ‘ఆపరేషన్ గ్రీన్‌హంట్’ అని నామకరణం చేశారు. ఈ ‘గ్రీన్‌హంట్’లో భాగంగా 2009 సెప్టెంబర్ 17న కోబ్రా బలగాలు దండకారణ్యంలోని దంతెవాడ జిల్లా సింగనమడుగు గ్రామ సమీపంలో నక్సల్స్ నడుపుతున్న ఒక ఆయుధాల ఫ్యాక్టరీపై దాడి చేశాయనీ, ఈ దాడిలో ఇద్దరు అసిస్టెంట్ కమాండెంట్లతో సహా ఆరుగురు కోబ్రా పోలీసులు, 12 మంది మావోయిస్టులు చనిపోయారని ప్రభుత్వం ప్రకటించింది. ఆరుగురు పోలీసులు చనిపోయినప్పటికీ పెద్ద సంఖ్యలో మావోయిస్టులను దెబ్బతీయగలగడం ప్రభుత్వ బలగాలకు పెద్ద విజయంకాగా నక్సల్స్‌కు భారీ నష్టమని ప్రభుత్వం చెప్పుకుంది. కోబ్రాల మొదటి ఆపరేషన్ విజయవంతం అయినట్టుగా కూడా చెప్పుకుంది. పత్రికలు, తదితర ప్రసార మాధ్యమాల్లో ఈ ఘటనకు సంబంధించి పలు వార్తలు, కథనాలు చోటు చేసుకున్నాయి.

ఈ ఘటనకు సంబంధించిన నిజా నిజాలను ఇప్పటికే పలు పత్రికలూ, ప్రజాస్వామిక సంస్థలూ, మావోయిస్టు పార్టీ వెల్లడించాయి. ఈ ఘటనలో నక్సల్స్ ఎవరూ చనిపోలేదనీ, అమాయక ప్రజలను ప్రభుత్వ బలగాలు పథకం ప్రకారం హత్య చేశాయనేది స్పష్టమైంది. ఈ నేపథ్యంలో ఈ సంఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలను సేకరించడం కోసం మేము సంబంధిత గ్రామాలకు వెళ్లాం. మేము సేకరించిన వివరాలను ఇక్కడ పొందుపరచడానికి ప్రయత్నిస్తాము.

సెప్టెంబర్ 17న వందలాది కోబ్రా, సి.ఆర్.పి.ఎఫ్., ఎస్.పి.ఒ. బలగాలు సింగనమడుగు, పాలచెలిమ,

గట్టపాడు, గచ్చంపల్లి, ఎర్రాజ్‌పాడు, ఎండపాడు అనే ఆరు గ్రామాలపై దాడులు చేశాయి. ప్రభుత్వ సాయుధ బలగాలు దాడి చేయడమంటే కనబడ్డవాళ్లనల్లా విచక్షణారహితంగా కాల్చి చంపడం, చిత్రహింసలు పెట్టడం, మహిళలను అత్యాచారం చేయడం, ఎత్తుకుపోవడం, ఇళ్లనూ, ఆస్తులను కాల్చడం, విధ్వంసం చేయడం, మేకలనూ, పందులను కాల్చుకు తినడం, ఎత్తుకపోవడం, డబ్బులు ఇంకా విలువైన వస్తు సామాగ్రి దొంగిలించడం... ఒక్క మాటలో చెప్పాలంటే ఒక భయానక బీభత్స వాతావరణాన్ని సృష్టించడం అనేది సల్వాజుడుం మొదలయినప్పటి నుండీ ఇక్కడి ప్రజానీకానికి ప్రత్యక్షంగా అనుభవంలోకి వచ్చిన విషయం. అందుకే పోలీసులు కూడా మనుషులేనని ఇక్కడి ప్రజానీకం నమ్మడం కష్టం. మనుషుల్ని హింసించడానికీ, కాల్చుకు తినడానికి సృష్టించబడిన ప్రత్యేక జీవులుగానే పోలీసులను భావిస్తారు. సెప్టెంబర్ 16న రాత్రి ఈ బలగాలు వాటి సహజసిద్ధమైన రక్త దాహంతో దంతెవాడ జిల్లాలోని కిష్టారం ఏరియా పల్లెలను చుట్టుముట్టి పొంచి వుండినాయి. సింగనమడుగు గ్రామంలో కొంత మంది గెరిల్లాలు క్యాంపు వేసారనే సమాచారం ఈ బలగాలకు వుండింది. కనుక తెల తెలవారుతుండగానే ఈ క్యాంపుపై దాడి చేయడం, దానితోపాటు మరికొన్ని గ్రామాలపై దాడులు చేయడం, బీభత్సాన్ని సృష్టించడం వీటి లక్ష్యం. సల్వాజుడుం మొదలయినప్పటి నుండీ ఈ గ్రామాలన్నీ ఇటువంటి దాడులపట్ల అప్రమత్తంగానే ఉన్నాయి. అయినప్పటికీ రాత్రికి రాత్రే అత్యంత గోప్యంగా ఈ అడవీ, దారుల గురించి సమగ్రంగా తెలిసిన ఇన్‌ఫార్మర్ల సహాయంతో వచ్చి మోహరించిన ఈ బలగాల జాడను పసిగట్టలేకపోయాయి.

17న తెల తెలవారుతుండగా ఈ గ్రామాలు అమాయకంగా నిద్రలేచాయి. సింగనమడుగు గ్రామ ప్రజలు ఎప్పటిలాగానే తమ రోజువారి పనుల్లో పడడానికి సమాయత్తం అయ్యారు. పొలం పనులకు బయల్దేరిన కొంతమంది గ్రామస్తులు పోలీసు బూటు గుర్తులను గమనించి వులిక్కిపడ్డారు. రాబోయే ఆపదను గ్రహించారు. ఆపదనుండి తమ ఊరిని ఎలా రక్షించుకోవాలోనని ఆలోచిస్తుండగానే భీకరమైన కాల్పులతో ఆ గ్రామ పరిసరాలన్నీ మారుమోగిపోయాయి. గ్రామవాసులంతా ఎక్కడివాళ్లు అక్కడి నుండే పరుగులు పెట్టారు. తమ గ్రామ సమీపంలో గెరిల్లా క్యాంపు మీద దాడి జరుగుతున్నదని వాళ్లకు అర్థమయిపోయింది. ఈ దాడి నుండి గెరిల్లాలంతా సురక్షితంగానే తప్పుకున్నారు.

అయితే ఈ గ్రామవాసి మాడివి దేవాల్ అనే 30 ఏళ్ల యువకుడు ముందురోజు సాయంత్రం సమీప గ్రామమైన చిన్న కేడ్‌వాల్‌కు వెళ్లాడు. ఆరోజు వాళ్లింటికి చుట్టాలు వచ్చారు. చుట్టాలకోసం కల్లు కొనుక్కురావడానికి చిన్న కేడ్‌వాల్ వెళ్లాడు. రాత్రి అక్కడే పడుకొని తెల్లవారుతుండగానే కల్లు తీసుకొని తమ ఊరికి బయల్దేరాడు. ఇంతలో వాళ్ల ఊరిలో పోలీసు కాల్పులు మొదలయ్యాయి. సమీప గ్రామమే కాబట్టి చిన్న కేడ్‌వాల్ ప్రజలు కూడా ఈ శబ్దాలు విన్నారు. ఫైరింగ్ జరుగుతోంది

25.	మాడివి సుబ్బా (35)	”	”	”	”	”
26.	మాడివి ఎంకా (50)	”	”	”	”	”
27.	సోయం సుబ్బా (20)	”	”	”	”	”
28.	సోయం జోగి (18)	”	”	”	”	”
29.	కర్తం కన్ని	”	”	”	”	”
30.	మాడివి ముత్తి (10)	”	”	”	”	”
31.	మాడివి దేవాల్	గోపాలపురం	ఖమ్మం	అక్టోబర్ 1	గొంపాడు కాల్పులు జరిపి చంపి	విచక్షణారహితంగా ఎన్‌కౌంటర్‌గా ప్రకటించలేదు
32.	కర్తం ముత్తా	చింతగుప్ప	దంతెవాడ	”	”	”
33.	ముసాకి దేవా	కూనడబ్బా	”	”	”	”
34.	కుంజం అర్లి	వెల్పొచ్చా	”	”	”	”
35.	ముసాకి మూక	నుల్కతోంగు	”	”	”	”
36.	మడకం రాజు(20) విద్యార్థి సంఘ కార్యకర్త	తిమ్మెనార్	బీజాపూర్	అక్టోబర్ 7	కములూరు	పట్టుకొని కాల్చి చంపారు
37.	పొడియం సోమ్డు(45)	కుతుల్‌లక్క	”	అక్టోబర్ 13	కుతుల్‌లక్క	”
38.	కోవాసి సుక్‌రాం (45)	కంకగుండం	”	అక్టోబర్ 17	కంకగుండం	”
39.	మడకం సన్ను (45)	”	”	”	”	”
40.	మాడివి ఉంగాల్	గుండం	”	అక్టోబర్ 24	పూసుబాక	పట్టుకొని కాల్చిచంపారు

క్ర.సం	పేరు/వయస్సు	గ్రామం	జిల్లా	ఘటన జరిగిన తేది	చంపిన స్థలం	చంపిన తీరు
12.	మాడివి దేవాల్ (30)	సింగనమడుగు	దంతెవాడ	సెప్టెంబర్ 17	సింగనమడుగు	పట్టుకొని కాల్చిచంపి ఎన్‌కౌంటర్‌గా ప్రకటించలేదు
13.	దూది మూయే (70)	గచ్చంపల్లి	”	”	గచ్చంపల్లి	”
14.	మాడివి అడమాల్ (45)	”	”	”	”	”
15.	మడకం చూలాల్ (45)		”	”	”	”
16.	మాడివి జోగాల్ (60)	”	”	”	”	”
17.	మాడివి గంగాల్ (70)	”	”	”	”	కొట్టి చంపి ఎన్‌కౌంటర్‌గా ప్రకటించలేదు
18.	పద్దెం దేవాల్ (25)	గట్టంపాడు	”	”	నల్లబెల్లి-గొల్లపల్లి మధ్య	పట్టుకొని కాల్చిచంపారు
19.	దూది పొజ్జాల్ (15)	”	”	”	”	”
20.	సోడి మాసాల్ (20)	”	”	”	”	”
21.	తునికి సిన్నాల్ (35)	పాలచెలిమ	”	”	”	”
22.	సోడి శనేష్ (43)	”	”	”	”	”
23.	దూది అడమాల్ (35)	”	”	”	పైదగూడెం	”
24.	మాడివి బజార్ (40)	గొంపాడు	దంతెవాడ	అక్టోబర్ 1	గొంపాడు	విచక్షణారహితంగా కాల్పులు జరిపి చంపారు. ఎన్‌కౌంటర్‌గా ప్రకటించలేదు

కాబట్టి వెళొద్దని దేవాల్‌కు వాళ్లు చెప్పారు. దేవాల్ ఏమాలోచించాడోకానీ సైకిల్ మీద తమ ఊరికి బయల్దేరాడు. ఊరు సమీపిస్తుండగా అతన్ని పోలీసులు పట్టుకున్నారు. కొంచెం పొద్దెక్కాక ఇతన్ని దారుణంగా కాల్చిచంపి శవాన్ని తీసుకెళ్లిపోయారు.

దేవాల్‌కు తండ్రిలేడు. చనిపోయాడు. తల్లి పేరు మాడివి భీమె. వివాహితుడు. భార్య పేరు ఊరే. ముగ్గురు చిన్న పిల్లలు వున్నారు. చిన్న పాప వయస్సు నాలుగు నెలలు మాత్రమే.

దేవాల్ చిన్న కేడ్‌వాల్‌లోనే ఉండి వుండొచ్చని తల్లీ, భార్య భావించారు. కానీ సాయంత్రం చిన్న కేడ్‌వాల్ ప్రజలు తమ ఊరు నుంచి ఉదయాన్నే దేవాల్ బయల్దేరిపోయినట్టుగా చెప్పడంతో పోలీసుల చేతిలో పడ్డాడేమో అనే ఆందోళన వాళ్లకు మొదలయింది. దేవాల్‌ను పట్టుకున్నచోట అతని సైకిల్ పడిపోయి వుంది. కొంచెం దూరంలో చెప్పులు చెల్లా చెదురుగా పడి వున్నాయి. వాటిని చూసి పోలీసులు ఎదురుపడితే సైకిల్ వదిలేసి పారిపోయాడేమో అనుకున్నారు. లేదంటే గెరిల్లాల క్యాంపు మీద దాడి చేసినప్పుడు దొరికిన సామాను మోయడానికి దేవాల్‌ను తీసుకెళ్లి వుంటారేమో అని కూడా అనుకున్నారు. పోలీసులు వదిలేస్తే వస్తాడేమోనని మిణుకు మిణుకుమనే ఆశతో ఎదురుచూశారు. కానీ 21వ తేదీ సోమవారం ఆ ఆశ శాశ్వతంగా ఆరిపోయింది.

సింగనమడుగుకు దాడికి వస్తూ పోలీసులు తుమ్మాల్ గ్రామానికి చెందిన ముగ్గుర్ని పట్టుకొచ్చారు. వారిముందే దేవాల్‌ను చంపి శవాన్ని మోయించుకొని తీసుకెళ్లారు. చింతగుప్ప అనే గ్రామం వరకూ తీసుకెళ్లి వారిని వదిలేశారు. వాళ్లు వచ్చి దేవాల్‌ను చంపేసిన విషయం వెల్లడించారు. దేవాల్ మృతదేహాన్ని చింతగుప్పలోనే పూడ్చి పెట్టారనికూడా వాళ్లు చెప్పారు.

వాళ్లే దేవాల్ కుటుంబీకులకు దేవాల్‌ను చంపేసిన స్థలాన్ని కూడా చూపించారు. అక్కడ వారికి ఎండిపోయిన నెత్తుటి మరకలు కనిపించాయి. అతని చివరి చూపు కూడా దక్కని తల్లీ, భార్యా, పిల్లలు ఆ నెత్తుటి మరకలనే అతని చివరి ఆనవాళ్లుగా చూసుకున్నారు.

తల్లిదండ్రులకు దేవాల్ పెద్ద కొడుకు. అతనికి ఇద్దరు చెల్లెళ్లు, ఒక తమ్ముడు ఉన్నారు. ఒక చెల్లికి మాత్రమే పెళ్లయింది. తమ్ముడు చదువుకుంటున్నాడు కాబట్టి ఆ కుటుంబ బాధ్యత ప్రధానంగా దేవాల్‌దే. ఇప్పుడు ఆ ముసలి తల్లీ, భార్య భుజాలమీద కుటుంబ భారమంతా పడింది.

దేవాల్ కొడుకులను ఫోటోలు తీద్దామని ఆ పిల్లలను నాయనమ్మ దగ్గర కూచోమన్నాం. దేవాల్ చిన్న కొడుకు భీమాల్ ఒంటి మీద ఆ సమయానికి బట్టలు లేవు. వాడలాగే వచ్చి

కూచున్నాడు. అప్పుడెవరో పిల్లాడికి చొక్కా లాగు తొడిగితే బాగుంటుందికదా అన్నారు. పిల్లవాడి మేనత్త వాడికి బట్టలు తొడిగే ప్రయత్నంలో పడింది. అప్పుడు నాయనమ్మ 'వాళ్ల నాన్న ఆ మధ్య తెచ్చిన చొక్కా వుంది చూడు అది తొడుగు' అంది. ఆవేదనతో, దుఃఖంతో వున్న ఆ వృద్ధురాలి మొహం ఈ మాటలు అంటున్నప్పుడు మరింత చిన్నబోయింది. తన చిన్నారి మనవడికి వాడి తండ్రి తెచ్చిన ఆఖరి చొక్కా అదేనన్న విషయం స్ఫురించిందో, ఇక తన మనవడికి ఇంకెన్నడూ తండ్రి చొక్కా తేలేడుకదా అన్న విషయం స్ఫురించిందో! ఎవరికైనా ఎంత చిన్న వస్తువైనా సరే మా అమ్మ ఇచ్చినది, మా నాన్న ఇచ్చినది అని చెప్పుకోవడం సంతోషంగా, గర్వంగా, మురిపెంగా వుంటుంది. కానీ ఈ పిల్లవాడు పెరిగి పెద్దయ్యేప్పటికి ఈ చొక్కా చిరిగిపోతుంది. అప్పుడిక మా నాన్న తెచ్చింది అని చెప్పుకోవడానికి ఈ పిల్లవాడికి ఏమీ మిగిలి వుండదు. ఈ చిన్నారి భీమాల్‌కేనా? ఇలాంటి చిన్నారులు ఎంతమందో! ఈ చిన్నారులకు సహజంగా చెందాల్సిన ఈ సంతోషాన్నీ, మురిపాన్ని రాజ్యం కర్కశంగా కాలరాస్తున్నది.

అంతేకాదు బయటి సమాజంలో ఫొటోలు తీయించుకోవడం వుంటుంది. కనుక తల్లిదండ్రులు చిన్నప్పుడే చనిపోయినా తల్లిదండ్రుల రూపాలను కనీసం ఫోటోలోనయినా చూసుకునే అవకాశం వుంటుంది. కానీ ఇక్కడ ప్రజలు ఫోటోలు తీయించుకోవడం అరుదు. కనుక ఇలా చిన్నప్పుడే తల్లిదండ్రులను కోల్పోయిన బాలలకు తల్లీదండ్రీ అనే భావన ఎంత అమూర్తంగా వుంటుంది!

ఇదే రోజు ఉదయం ఆరు గంటలకు మరో బ్యాచ్ పోలీసులు (దాదాపు 300 మంది) గచ్చంపల్లి గ్రామంపై దాడి చేశారు. గ్రామంలోకి పోలీసులు ప్రవేశిస్తుండడం గమనించిన చాలా మంది పారిపోయారు. పారిపోలేకపోయిన కొంతమంది మాత్రం పోలీసు బలగాల క్రూరత్వానికి బలయ్యారు.

ఇటువంటివారిలో దూది మూయే అనే వృద్ధ మహిళ ఒకరు. ఈమె వయస్సు దాదాపు 70 ఏళ్లు. ఇద్దరు కొడుకులూ, ఇద్దరు బిడ్డలకు తల్లి ఆమె. పిల్లలందరికీ పెళ్లిళ్లు అయిపోయి పిల్లలు కూడా వున్నారు. భర్త చనిపోయిన ఈమె పెద్ద కొడుకు భీమాల్‌తోపాటు వుండేది. కొన్నేళ్ల క్రితం ఏదో జబ్బు చేసి ఈమె రెండు కాళ్లూ చచ్చుబడిపోయాయి. కనుక ఎటూ నడవలేదామె. పోలీసులు దాడిచేసిన ఆ రోజు పొద్దున్నే లేచి గుమ్మంలో కూర్చొని వుండింది. పోలీసుల రాక గమనించి ఆమె చుట్టుపక్కల వున్నవారంతా పారిపోయారు. కానీ కాళ్లులేని ఆమె ఎటూ కదలలేదు కనుక అక్కడే వుండిపోయింది. పోలీసులు రావడంతోనే ఆమె ఇల్లును తగులబెట్టడం మొదలుపెట్టారు. గతంలో ఒకసారి పోలీసులు ఈ వూరిని తగులబెట్టారు. 'ఇప్పటికే ఒకసారి తగులబెట్టారు మళ్లీ

2009 ఆగస్టు 10 నుండి అక్టోబర్ 24 వరకు దంతెవాడ, బీజాపూర్ జిల్లాలలో గ్రీన్‌హంట్‌లో భాగంగా పోలీసులచేత హత్యకు గురయిన వారి వివరాలు

క్ర.సం	పేరు/వయస్సు	గ్రామం	జిల్లా	ఘటన జరిగిన తేది	చంపిన స్థలం	చంపిన తీరు
1.	ఓయం సాగర్ (30)	వెచ్చం	బీజాపూర్	ఆగస్టు 10	ఔక్యం-వెచ్చం నడుమ	కాల్చిచంపారు
2.	తెలుగు పండ్రాల్ (25)	ఔక్యం	”	”	”	”
3.	హప్క లింగు (25)	”	”	”	”	”
4.	తాతి లక్కు (25)	ఏటెపాదు	”	”	”	”
5.	తాతి ఐతు (45)	”	”	”	”	”
6.	కారం సోమ్లి (16) (దళ సభ్యురాలు)	తిమ్మెనార్	”	”	”	”
7.	కుంజం భీమా	దువ్వల్ కర్క	దంతెవాడ	సెప్టెంబర్ 7	దువ్వల్‌కర్క	కాల్చిచంపారు
8.	సోడి సన్నాల్ (25)	గొల్లగూడెం	దంతెవాడ	సెప్టెంబర్ 10	గొల్లగూడెం	మాటుగాసి కాల్చిచంపారు
9.	సోడి భీమాల్ (30)	”	”	”	”	”
10.	సోడి ఐతే (30)	”	”	”	”	”
11.	మాడివి దేవాల్ (50)	”	”	”		మాటుగాసి కాల్చిచంపి , ఎన్‌కౌంటర్‌గా ప్రకటించలేదు

పాల్పడుతూ, ఒక భయానక, బీభత్స వాతావరణాన్ని సృష్టించి, ఈ గడ్డ నుంచి ప్రజలను తరిమెయ్యాలనే కుటిల పథకాన్ని సామ్రాజ్యవాదుల అండదండలతో ప్రభుత్వాలు రచించాయి. ఈ పథకాన్ని ఓడించాల్సిన తక్షణ అవసరం నేడు దేశ ప్రజలూ, ప్రజాస్వామికవాదులందరిపైనా వుంది. ఈ అడవి మాదే అని నినదిస్తోన్న ఈ ఆదివాసీల పోరాటం కేవలం వాళ్లకు సంబంధించింది మాత్రమే కాదు, ఒక ప్రాంతానికే పరిమితమైనదీకాదు. దేశాన్ని దోచుకుంటున్న సామ్రాజ్యవాదులకూ, దళారీ పాలకులకు వ్యతిరేకంగా ఎక్కుపెట్టిన ఈ పోరాటం దేశ సార్వభౌమత్వానికీ, స్వాతంత్ర్యానికీ, స్వావలంబనకూ, స్వయంప్రతిపత్తికి సంబంధించిన విషయం. కనుక ఈ పోరాటానికి మద్దతుగా నిలబడడం, ఈ పోరాటంలో భాగం కావడం, ఈ పోరాటంపై పాలకవర్గాలు తలపెట్టిన దమనకాండను వ్యతిరేకించడం ప్రజల ముందున్న కర్తవ్యం.

ఎందుకు తగులబెడుతున్నారు?' అని ఈ వృద్ధురాలు ప్రశ్నిస్తూ వుండగానే ఆమెపై తూటాలు కురిపించారు. పక్కనే మొక్క జొన్న చేనులో దాక్కున్న పొరిగింటి మహిళ ఈ అమానుష కృత్యానికి సాక్ష్యంగా మిగిలింది. ఈ వృద్ధురాలి ఛాతిలో, తొడలో, కాలులో మొత్తం మూడు తూటాలు పడ్డాయి. ఆమె శవాన్ని అలాగే వదిలేసి కోబ్రాలు పడగవిప్పి ముందుకు సాగాయి.

ఇంకోవైపు నుంచి వచ్చిన కోబ్రాల కోరలకు పొలం దున్నుతున్న మాడివి అడమాల్ (45), జోగి (40)లు చిక్కారు. వీళ్లిద్దరూ భార్యాభర్తలు. మొదట అడమాల్‌ను పట్టుకున్నారు. అది చూసిన భార్య పారిపోబోయింది. కానీ ఆమె ప్రయత్నం ఫలించలేదు. పోలీసులు చుట్టుముట్టి ఆమెనూ పట్టుకున్నారు. వెంటనే ఇద్దరి ఒంటిమీది బట్టలను కత్తులతో చింపేస్తూ లాగిపారేశారు. ఒంటిమీద నూలుపోగు లేకుండా ఇద్దరినీ కొట్టుకుంటూ ఊర్లోకి లాక్కువచ్చారు. ఊళ్లో సామూహిక సాంప్రదాయ నృత్యాలు చేసే ప్రదేశానికి వాళ్లను తీసుకెళ్లారు. ఇదే సమయంలో మడకం చూలాల్ (45) కూడా పోలీసుల చేతికి చిక్కాడు. చూలాల్, అతని కొడుకు జోగాల్ ఇద్దరూ పొలం దున్నడం కోసం వెళ్లారు. అక్కడ చూలాల్ పోలీసులకు దొరికాడు. కొడుకు మాత్రం పారిపోగలిగాడు. చూలాల్‌ను కూడా ఇదే నృత్యం చేసే ప్రదేశానికి లాక్కువచ్చారు. దురదృష్టవశాత్తు మరోచోట చూలాల్ భార్య మూకే కూడా పోలీసుల చేత చిక్కింది. కోవాసి పొజ్జె (40), పొజ్జె కూతురు 12 ఏండ్ల భీమె కూడా పోలీసుల చేతికి దొరికారు. మూకేనూ, పొజ్జెను కూడా నగ్నంగా చేసి ఇదే స్థలానికి పట్టుకొచ్చారు. పన్నెండేళ్ల భీమె ఒంటి మీది బట్టలను కూడా చింపిపారేశారు. చిన్న లంగాతో ఆ పాప మిగిలిపోయింది. వీళ్లందరూ చూస్తుండగానే అడమాల్‌ను, చూలాల్‌ను కూర్చోబెట్టి కాల్చి చంపారు. వీళ్లను చంపుతున్నప్పుడు వాళ్ల భార్యలను 'చూడండే దొంగల్లారా' అని ఆ అమానుష దృశ్యాన్ని చూడమని నిర్బంధించారు. ఆ మహిళలు ఎంతగా భీతిల్లిపోయారంటే వాళ్ల నోటి నుండి ఒక్క మాట కూడా బయటకు రాలేదు. తమ భర్తలను చంపొద్దని ప్రాధేయపడే 'సాహసం' చేయలేక స్థాణువుల్లా నిలబడిపోయారు. నిలువునా ఇద్దరి ప్రాణాలు తీసేశాక అడమాల్ పురుషాంగాన్ని క్రూరంగా కత్తితో కోసేశారు. సాధారణంగా వెన్నెల రాత్రుల్లో లయబద్ధమైన నృత్య గానాలకు, యువతీ యువకుల కోలాహలానికి వేదికగా వుండే ఆ మైదానం మొట్ట మొదటిసారిగా మృత్యువు కరాళ నృత్యానికి వేదికగా మారింది.

ఈ హత్యాకాండను ముగించి జోగి–అడమాల్‌ల ఇంటిని తగులబెట్టారు. తర్వాత ఈ ముగ్గురు మహిళలను కొట్టుకుంటూ తీసుకెళ్లి ఊరు నడుమ వున్న పొదల్లో దారుణంగా అత్యాచారం చేశారు. ఆ తర్వాత వాళ్లను అలాగే లాక్కుపోయారు.

ఇక మరోగుంపుకు మాడివి జోగాల్ అనే అరవై ఏళ్ల వృద్ధుడు దొరికాడు. ముసలివాళ్లను ఏమీ

చేయరనే ఉద్దేశ్యంతో ఇతను ఇంట్లోనే వుండిపోయాడు. అయితే ఇంతలోనే జోగాల్‌ను పోలీసులు పట్టుకున్నారు. భర్తను పట్టుకోవడం చూసి భార్య కూడా పారిపోయే ప్రయత్నాన్ని విరమించుకుని ఆగిపోయింది. పోలీసులు ఇద్దరినీ నేలమీదకు తోసేసి విచక్షణారహితంగా కొట్టారు. ఈ దెబ్బల వల్ల వాళ్ల పళ్లు వూడిపోయాయి. చిత్రహింసల అనంతరం జోగాల్‌ను కాల్చి చంపి గంగిని లాక్కుపోయారు. ఆ వృద్ధురాలి ఒంటిమీది బట్టలను సహితం లాగేసి అత్యాచారం చేశారు. వీళ్ల ఇంటిని కూడా తగులబెట్టారు.

గంగాల్ అనే మరో వృద్ధుడు కూడా పోలీసుల రక్త దాహానికి బలయ్యాడు. దాదాపు 70 ఏళ్ల వయసున్న ఇతను కంటి చూపు దెబ్బతిని కొన్నాళ్ల క్రితం అంధుడయ్యాడు. దానితో ఎటూ పారిపోలేక ఇతను కూడా ఇంట్లోనే వుండిపోయాడు. ఇతన్ని పట్టుకొని పోలీసులు దారుణంగా కొట్టారు. చేయి విరగ్గొట్టారు. కత్తితో గాట్లు పెట్టారు, పొడిచారు. కొస ప్రాణాలతో ఉన్న అతన్ని వదిలేసి వాళ్ల ఇంటికి నిప్పుపెట్టి వెళ్లిపోయారు. పోలీసులు వెళ్లిపోయిన వెంటనే గ్రామస్తులందరితోపాటు గంగాల్ పిల్లలు కూడా ఊర్లోకి వచ్చారు. కొడుకులు వచ్చేప్పటికి గంగాల్ కొస ప్రాణాలతో వున్నాడు. 'చచ్చేట్టుగా కొట్టారు, ఇక బతకను చనిపోతాను' అంటూ మూలుగుతున్న అతనికి పిల్లలు నీళ్లు తాగించారు. కొద్దిసేపటికే అతను తుది శ్వాస విడిచాడు. ఇలా మొత్తంగా దాదాపు 70 ఇళ్లు వున్న ఈ చిన్న గ్రామంలో అయిదుగుర్ని చంపేశారు. మృతదేహాలన్నింటినీ చంపిన చోటనే వదిలేశారు. ఇలా చంపినవారిలో నల్గురి – మూయే, అదమాల్, జోగాల్, గంగాల్‌ల – ఇళ్లను కాల్చేశారు.

ఈ నాలుగు ఇండ్లనేగాక మాడివి ఇడుమాల్, కోవాసి ఉంగి, కోవాసి రాజాల్, కోవాసి కోసాల్, ముచ్చకీ భీమా, సోడి మంగ్డు, సోడి ఐతా, సోడి సోమాల్, సోడి జోగాల్, మాడివి మాడాల్‌ల ఇండ్లను తగులబెట్టారు. ఇండ్లల్లో వున్న ధాన్యం, బట్టలు, గిన్నెలు వంటివెన్నో కాలిపోయాయి. మూడు సైకిళ్లు, నాలుగు రేడియోలు కూడా కాలిపోయాయి. పలువురి ఇండ్లల్లో పోలీసులు డబ్బులు దొంగిలించుకుపోయారు. ఇలా దూది భీమాల్ ఇంట్లో నుంచి 800 రూపాయలు, మాడివి జోగి ఇంట్లో నుంచి వెయ్యి రూపాయలు, కోవాసి కోస ఇంట్లో నుంచి 500 రూపాయలు, మాడివి మాడాల్ ఇంట్లో నుంచి రెండు వేలు, సోడి మంగ్డు ఇంట్లో నుంచి మూడు వేల మూడు వందలు, సోడి సోమాల్ ఇంట్లో నుంచి రెండు వేలు, సోడి ఐతాల్ ఇంట్లో నుంచి మూడు వేల అయిదువందల రూపాయలు దొంగిలించుకపోయారు. కోవాసి రాజాల్ ఇంట్లో వున్న దాదాపు ఏడు వేల రూపాయల విలువ చేసే బంగారం కరిగిపోయి చేతికి దొరక్కుండా పోయింది.

కొట్టారు. తుపాకులతో కాల్చి గాయపర్చారు. 13 ఏళ్ల మాడివి భీమె కూడా గాయపడ్డం గమనార్హం. ఇక తొమ్మిది నెలల పాపను పోలీసులు పట్టుకొని పరమ క్రూరంగా హింసించడం, గాయపర్చడం వారి అమానుషత్వానికి పరాకాష్ట. మనుషుల ప్రాణాలు తీయడం, గాయపర్చడంతోపాటు మరెన్నో ఇండ్లనూ ఆస్తులను దగ్ధం చేశారు. మేకలూ, కోళ్లూ, వేల రూపాయలు దొంగిలించారు. పోలీసులు దాడి చేసినచోటల్లా డబ్బులూ, విలువైన వస్తువులు, మంచి బట్టలు, మేకలు, కోళ్లు దొంగిలించడం సాధారణ విషయమయింది.

నేరస్తులనూ, హంతకులనూ, దొంగలనూ పట్టుకోవడం పోలీసుల విధి అని చెప్పుకుంటారు. కానీ పోలీసులే హంతకులుగా, దొంగలుగా, నేరస్తులుగా ప్రవర్తించడం అంతటా వుంది. ఇక్కడయితే పోలీసులు కేవలం నేరస్తులూ, హంతకులు, దొంగలుగా మాత్రమే ప్రవర్తిస్తున్నారు.

ప్రభుత్వం తలపెట్టదలిచిన దాడి ప్రారంభంలో వుండగానే ఇంకా ఉధృతందాల్చకముందే ఇంతటి అమానుషకాండ జరిగింది. ఇక దాడి ఉధృతం అయితే ఇక్కడ ఆదివాసీ జాతి హననం జరుగుతుందనడంలో సందేహంలేదు. సామ్రాజ్యవాదులకూ, బహుళజాతి సంస్థలకూ ఇక్కడి అటవీ సంపదను ధారాదత్తం చేయడాన్ని వ్యతిరేకిస్తున్నందువల్లే, ఈ అడవి మాదే అని నినదిస్తున్నందువల్లే ఈ ఆదివాసీ ప్రజానీకంపై పాలకవర్గాలు ఇంతటి అమానుషకాండను తలపెట్టినయి. ఈ ప్రజలకు అండగా నిలబడ్డందుకే మావోయిస్టు పార్టీపై కక్షగట్టింది. స్వాతంత్ర్యం వచ్చిందని ప్రకటించుకొని 60 ఏళ్లు దాటిపోయినా ఏనాడూ ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధిని పాలకవర్గాలు పట్టించుకోలేదు. కానీ ప్రస్తుతం 'అభివృద్ధి' జపం చేస్తూ, అభివృద్ధికి ఆటంకంగా వుంది కనుక మావోయిస్టు పార్టీని అణచివేస్తామని ప్రకటిస్తోంది. నిజానికి నేడు దేశం ముందు ఎన్నో పెను సవాళ్లు వున్నాయి. రోజు రోజుకు పేదరికం పెరిగిపోయి ప్రజల జీవన ప్రమాణాలు అడుగంటుతున్నాయి. నిరుద్యోగం, అధిక ధరలు, ఆకలి చావులు, అనారోగ్యం, అవిద్య, అభద్రత, అవినీతి, ఆహార కొరత, కరువు, నీటి ఎద్దడి వంటి ఎన్నో సమస్యలతో ప్రజల జీవితాలు అతలాకుతలం అవుతున్నాయి. ప్రస్తుతం ఆర్థిక సంక్షోభం దేశాన్ని కుదుపుతూ ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఈ సమస్యలను పరిష్కరించే శక్తీ, చిత్తశుద్ధి ఈ రెండూలేని పాలకవర్గాలు ఈ సమస్యల నుండి ప్రజల దృష్టిని మళ్లించడం కోసం నక్సలైట్ సమస్యను భూతద్దంలో పెట్టి చూపిస్తూ వామపక్ష తీవ్రవాదం మాత్రమే నేడు దేశం ముందున్న పెను సవాల్‌గా దుష్ప్రచారం చేస్తున్నది. మావోయిస్టు పార్టీని అణచివేసే సాకుతో పెద్ద ఎత్తున ప్రభుత్వ సాయుధ బలగాలు ఈ ప్రాంతంలోకి అడుగుపెట్టి ఇక్కడి ప్రజల్ని విచక్షణారహితంగా చంపుతూ, సర్వం విధ్వంసానికి

దాడి భయానికి అడవిలో పడుకొని వుండగా ఈ ప్రమాదం జరిగింది. ఇక ఆ తల్లికి మిగిలింది ఉంగాల్ ఒక్కడే. ఇప్పుడు ఆ ఆధారం కూడా ఆమె కోల్పోయింది. కొడుకు శవాన్ని తెచ్చుకోవడానికి ఆ తల్లి బాసగూడెం వెళ్లింది. రెండు రోజులు అక్కడే వుండి ప్రాధేయపడినా, పోరాడినా ఆమెకు శవాన్ని ఇవ్వలేదు. ఆఖరికి 15 వేల రూపాయలు లంచం ఇస్తే శవాన్ని ఇస్తామని బేరం పెట్టారు. 15 వేలు ఇచ్చుకోలేని ఆ పేద తల్లి కొడుకును ఆఖరి చూపులైనా చూసుకోకుండానే పుట్టెడు శోకంతో వెనుతిరిగింది.

గుంజూరు వద్ద చంపిన ఇద్దరు యువకులను కొండపల్లి వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లో చనిపోయినట్టుగా ప్రకటించారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఒక మోటార్ సైకిల్ దొరికినట్టుగా కూడా ప్రకటించారు. నిజానికి ఈ మోటార్ సైకిల్ పూసుబాక గ్రామానికి చెందిన సత్యనారాయణ అనే దుకాణదారుడిది. సత్యనారాయణ కొడుకు గణేష్ మోటార్ సైకిల్ మీద తమ గ్రామానికి వస్తూ పోలీసులను చూసి మోటార్ సైకిల్‌ను వదిలేసి పారిపోయాడు. ఆ మోటార్ సైకిల్‌ను దొంగిలించి నక్సలైట్లదని పోలీసులు ప్రకటించారు.

ఇలా అయిదు మంది ప్రాణాలను తీసిన పోలీసులు మరో అయిదుగురు వ్యక్తులను మాయం చేశారు. ఇందులో ఇద్దరు సింగం గ్రామస్తులు కాగా ఇద్దరు పూజారికాంకేర్ గ్రామస్తులు.

ఇంకా ఈ సందర్భంగా కొన్ని ఇండ్లను తగులబెట్టారు. కోళ్లూ, పావురాలను ఎత్తుకెళ్లారు. 33 వేల రూపాయలను ఎత్తుకెళ్లారు. మంచి బట్టలనుసైతం ఎత్తుకెళ్లారు.

దంతెవాడ జిల్లాలోని కట్టెకళ్యాణి ఏరియాలో దూలాల్, బండి అనే డి.ఎ.కె.ఎం.ఎస్. సంఘ నాయకులను మాయం చేశారు. ఇంకా సెప్టెంబర్ నెలలో బీజాపూర్ జిల్లాలోని మద్దేడ్ ఏరియా గ్రామాలైన బెల్లం నేంద్ర, గొట్టోడులపై అక్టోబర్ 14న దాడిచేసి 15 ఇండ్లను కాలబెట్టారు. గంగులూరు ఏరియాలోని మన్‌కేలి, కోర్మ గ్రామాల్లోను కొన్ని ఇండ్లను తగులబెట్టారు. సెప్టెంబర్ ఆఖరులో దంతెవాడ జిల్లాలోని దర్భ ప్రాంతంలోనూ కొన్ని ఇండ్లను తగులబెట్టారు. ఇలా మొత్తంగా ఆపరేషన్ గ్రీన్ హంట్‌ను ప్రకటించిన తర్వాత ఆగస్టు 10 నుండి మొదలయిన దాడిలో అక్టోబర్ 24 వరకూ దంతెవాడ, బీజాపూర్ జిల్లాల్లో పోలీసులు 44 మందిని దారుణంగా హత్య చేశారు. వీరిలో ఎనిమిది మంది మహిళలు, ఒక బాలిక, ఒక బాలుడు (పొజ్జాల్) వున్నారు. పోలీసులు పొట్టన పెట్టుకున్న వారిలో ఇద్దరు మాత్రమే (కారం సోమ్లి, మడకం రాజు) వృత్తి విప్లవకారులు. వీరిద్దర్ని కూడా నిరాయుధంగా వున్నప్పుడే పట్టుకొని కాల్చిచంపారు. ఇక మిగిలినవారంతా అమాయక గ్రామీణులే. కాగా పలువురు గ్రామీణులను పోలీసులు మాయం చేశారు. ఆరుగురు మహిళలను అత్యాచారం చేశారు. ఎందరినో

ఈ ప్రజలు కోల్పోయిన ఈ తిండి గింజలూ, బట్టలూ, డబ్బులూ, వస్తువులు ఇవన్నీ లక్షల విలువైనవి కాకపోవచ్చు కానీ వెనుకబడిన ఉత్పత్తి విధానం అమలులో వున్న ఈ ప్రాంత ప్రజలకు ఇవన్నీ ఎంతో విలువైనవి. తమ చెమటోడ్చి సమకూర్చుకున్నవి. అంతేకాదు కోల్పోయిన వాటిని మళ్లీ సమకూర్చుకోవచ్చులే అనుకునే పరిస్థితీ లేదు. వాటన్నింటిని సమకూర్చుకోవడం మామూలు పరిస్థితిలోనే వాళ్లకు చాలా కాలం పట్టే విషయం. ఇక పాలకవర్గాలు వీరిపై కక్షగట్టిన నేటి పరిస్థితుల్లోనయితే మరీ కష్టం.

ఇక అడమాల్ భార్య జోగి, చూలాల్ భార్య మూకే, జోగాల్ భార్య గంగి, పొజ్జె, పొజ్జె కూతురు భీమె, వీరితోపాటు సోడి కోసి అనే మహిళా, నాలుగైదేళ్ల ఈమె కూతురు, మాడివి మాడాల్ అనే చెవులు వినబడని వృద్ధుడు పోలీసుల చేతికి చిక్కారు. సోడి మల్లే-మంగ్డు దంపతుల ఇద్దరు పిల్లలు కూడా పోలీసుల చేతుల్లోపడి తప్పించుకున్నారు. ఈ పిల్లలిద్దరూ పొద్దున్నే నిద్ర మత్తులో ఇంకా మంచాల్లో వుండగానే పోలీసులు వీళ్ల ఇంటి మీద పడ్డారు. 15 ఏళ్ల పెద్దబ్బాయిని పట్టుకొని కొట్టారు. ఇంటిని తగులబెట్టారు. పోలీసులు ఇంటిని తగులబెట్టడం, ధ్వంసం చేయడంలో నిమగ్నమై వుండగా పెద్దబ్బాయి మంచంలో వున్న తన తమ్ముణ్ని ఎత్తుకొని పరిగెత్తి తప్పించుకున్నాడు.

పోలీసుల చేతికి చిక్కిన మహిళల్లో జోగి, మూకే, పొజ్జె, గంగిలను అత్యాచారం చేశారు. వీళ్లందర్నీ వంటి మీద బట్టలు లేకుండా చేశారు. పొజ్జె కూతురు భీమె వేసుకున్న జాకెట్‌ను, పైన కట్టుకున్న లుంగీని చింపివేశారు. లోపల కట్టుకున్న చిన్న లంగా మాత్రమే ఆ అమ్మాయి వంటి మీద మిగిలింది. ఇంత చిన్న పిల్లను కూడా రొమ్ములు పిండి, జననాంగంపై తుపాకులతో పొడిచి హింసించారు. సోడి కోసిని మాత్రం పోలీసులు ఏమీ చేయలేదు. 'నన్ను కూడా అలాగే చేద్దురేమో కానీ నాదగ్గరికి పోలీసులు వచ్చినప్పుడల్లా నా బిడ్డ గయ్యిమని మొత్తుకునేది. బహుశా అందుకేనేమో నన్ను ఏమీ చేయలేదు' అని చెప్పిందామె.

ఈ సంఘటనలోనూ మరెన్నో ఇతర సంఘటనల్లోను నడీడు దాటిన మహిళలనూ, వృద్ధ మహిళలను అత్యాచారం చేసిన దాఖలాలు కనబడుతున్నాయి. ఈ ప్రాంతంలో సల్వాజుడుం మొదలయినప్పటి నుండీ నెలకొన్న యుద్ధ వాతావరణంలో సంతలకు వెళ్లాలన్నా, మరోచోటికి వెళ్లాలన్నా యువతులను పంపడంలేదు. యువతులు కంటబడితే పోలీసులు చంపుతారనీ, అత్యాచారం చేస్తారనీ, పెద్ద వయసు మహిళలనయితే కొట్టినా వదిలేస్తారనే అభిప్రాయం వుంది. ఎవర్నయినా పోలీసులు పట్టుకుపోయినా విడిపించుకోవడానికి నడీడు దాటిన మహిళలు, వృద్ధ

మహిళలు వెళ్తున్నారు. ఈ ఘటనలోనూ పోలీసులు పట్టుకున్న వాళ్లను విడిపించుకోవడానికీ, శవాలను తెచ్చుకోవడానికి ఇటువంటి మహిళలే వెళ్లారు. యువతులను వెళ్లనివ్వలేదు. మహిళలను ఇలాకూడా పోరాడకుండా చేసి, పెద్దవాళ్లను ఏమీ చేయరనే చిన్న భరోసాతోనైనా ఉండనివ్వకుండా చేసి మహిళల్లో, మొత్తంగా ప్రజలందరిలో తీవ్రమైన భయోత్పాతం సృష్టించడం కోసం ఇటువంటి మహిళలను కూడా పోలీసులు అత్యాచారం చేస్తున్నారని భావించాలి.

పోలీసులు ఈ ఊర్లో వున్నది దాదాపు అరగంటనే. ఇంత తక్కువ సమయంలోనే అయిదు ప్రాణాలను తీశారు. నలుగుర్ని అత్యాచారం చేశారు. 14 కుటుంబాలకు చెందిన 16 ఇళ్లను తగులబెట్టారు. ఎంతో ఆస్తిని ధ్వంసం చేశారు. వేల రూపాయలు దొంగిలించారు.

పట్టుకున్న వాళ్లందర్నీ పోలీసులు నడిపించుకుంటూ కొల్లాయి అనే గ్రామందాకా తీసుకెళ్లారు. వీళ్లందరూ ప్రాణాలమీద ఆశలు వదిలేసుకున్నారు. అయితే కొల్లాయి గ్రామ సమీపంలోకి వెళ్లగానే మిలీషియా వాళ్లు ఫైరింగ్ చేయడం మొదలుపెట్టారు. దానికితోడు పెద్ద వర్షం కురిసింది. దాంతో పోలీసులు ఆత్మరక్షణలో పడిపోయి వీళ్లను పట్టించుకోవడం మానేశారు. ఇదే అదనని భావించిన వీరంతా మెల్లగా పొదల చాటుకు తప్పుకొని ఆ తర్వాత పరిగెత్తుకుంటూ పారిపోయి ప్రాణాలు దక్కించుకున్నారు. పరుగెత్తుకుంటూ వస్తున్న వీళ్లు ఒకచోట గొంతులోతు నీటి గుంటలో పడిపోయారు. ఎలాగోలా ఈదుకుంటూ బయటకు వచ్చేశారు. తమ గ్రామ సమీపంలోకి వచ్చిన తర్వాత పోలీసులు చింపి పడేసిన తమ గుడ్డ పీలికలను ఏరుకొని ఈ మహిళలు తమ శరీరాన్ని కొంచెమన్నా కప్పుకునే ప్రయత్నం చేశారు.

సాయంత్రానికి పచ్చి పుండ్లలా ఇంటికి చేరుకున్న జోగి, మూకే, గంగిలకు రక్తసిక్తమై బిగుసుకుపోయిన తమ భర్తల మృతదేహాలూ, కాలిన తమ ఇళ్ల బూడిద కుప్పలు ఎదురుపడ్డాయి. ఇదే సమయంలో పోలీసుల చేతుల నుండి తప్పించుకొచ్చిన సోడి కోసి, మాడివి మాడాల్‌లు కూడా కాలిపోయి బూడిదయిపోయిన తమ ఇండ్లవైపు భారంగా అడుగులు వేశారు.

పోలీసులు ఈ వూరిపై పడ్డప్పుడు చాలా మంది ప్రజలు వెదురు నరకడానికి వెళ్లి వున్నారు. 'మేము ఇంట్లో లేము. వెదురు నరకడానికి వెళ్లాము లేకుంటే మేమూ చచ్చిపోయేవాళ్లమే' అని వాళ్లు పదే పదే మాతో చెప్పారు.

'మిలీషియా వాళ్లు ఫైరింగ్ చేయకపోతే, పెద్ద ఎత్తున వర్షం పడకపోతే మమ్మల్ని కూడా చంపేసేవాళ్లే' అని పోలీసుల చేతిలో పడి తప్పించుకున్న వాళ్లు చెప్పారు.

రక్తసిక్తమయ్యాయి. దానితో తల్లినీ, తల్లి పాలను కోల్పోయిన ఈ పాపకు పోత పాలు తాగడం కూడా దుస్సాధ్యమయిపోయింది. ఈ పాపతోపాటు సోడి సంతో అనే మహిళను కూడా పోలీసులు గాయపర్చారు. అంతేగాక ఈ ఊళ్లో రెండు ఇండ్లను తగులబెట్టి పందొమ్మిది వేల రూపాయలు ఎత్తుకెళ్లిపోయారు. మరెన్నో కోళ్లను కూడా పోలీసులు ఎత్తుకుపోయారు. చింతగుప్పలో కూడా 13 సంవత్సరాల మాడివి భీమెకు మెడలో తూటా తగిలి చావుబతుకుల మధ్య వుంది. ఈ ఊళ్లో మొత్తం 60 వేల రూపాయలు ఎత్తుకుపోయారు. ఒక ఇల్లును తగులబెట్టారు. ఒకే రోజు ఇంత మందిని పొట్టనపెట్టుకున్న పోలీసులు కనీసం దీన్ని బూటకపు ఎన్‌కౌంటర్‌గానైనా ప్రకటించలేదు.

అక్టోబర్ 7న కములూరు గ్రామంలో తిమ్మెనార్ గ్రామానికి చెందిన మడకం రాజు(20) అనే విప్లవ విద్యార్థి సంఘ కార్యకర్తను పట్టుకొని కాల్చి చంపారు. అక్టోబర్ 13న కుతుల్ లక్కా గ్రామానికి చెందిన పొడియం సోమ్దు(45)ను పట్టుకొని కాల్చి చంపారు. అలాగే కంకగూడెం గ్రామంలో అక్టోబర్ 17న కోవాసి సుక్‌రాం(45), మడకం సన్ను(45)లను కాల్చి చంపారు.

అక్టోబర్ 24న దంతెవాడ జిల్లా ఊసూరు ఏరియాలోని పూజారి కాంకేర్, గుంజూరు, మారుదుబాక, పూసుబాక, మురుకుం, గగన్‌పల్లి, సింగం గ్రామాలపై పోలీసు దాడి జరిగింది. ఊసూరు, బాసగూడెం పోలీసు క్యాంపుల నుంచి నాలుగు బ్యాచ్‌ల కోబ్రా, కోయ కమాండో, ఎస్.పి.ఒ.లు ఈ గ్రామాల మీద దాడి చేశారు. ఈ దాడిలో గుండం గ్రామానికి చెందిన మాడివి ఉంగాల్ అనే యువకుడిని పూసుబాకకు వెళ్తుండగా దారిలో కాల్చిచంపారు. ఈ సంఘటనలో ఇదే గ్రామానికి చెందిన కములు అనే అతను గాయపడ్డాడు.

పూజారి కాంకేర్ గ్రామానికి చెందిన కలుము గంగినీ, మరొక మహిళలను అత్యాచారం చేసి దారుణంగా చంపేశారు. అదే విధంగా గుంజూరు గ్రామానికి చెందిన ముసాకి చుక్కాను మరొక యువకుడితో కలిపి చంపేశారు.

అయిదుగుర్ని చంపిన పోలీసులు ముగ్గురు యువకుల శవాలను తీసుకెళ్లి, మిలిటరీ డ్రెస్సులు తొడిగి రెండు వేరు వేరు ఎన్‌కౌంటర్లలో ముగ్గురు నక్సలైట్లు చనిపోయినట్లుగా ప్రకటించారు. మహిళల హత్యలను మాత్రం ప్రకటించలేదు. ఈ మహిళలిద్దరూ నడీడు దాటినవారు. అయిదారుమంది పిల్లలకు తల్లులు. ఈ వయసు వాళ్లను నక్సలైట్లని నమ్మించడం కష్టం కాబట్టి పోలీసులు వీరి శవాలను తీసుకెళ్లి వుండరు. మృతుల్లో గుండం గ్రామానికి చెందిన ఉంగాల్ తల్లిదండ్రులకు ఒక్కడే కొడుకు. తండ్రి గత సంవత్సరం పాము కరిచి చనిపోయాడు. జుడుం

ఎన్‌కౌంటర్‌లో చనిపోయినట్టు ప్రకటించారు. ఈ ముగ్గురు కూడా దగ్గరి బంధువులే. 50 ఏళ్ల మాడివి దేవాల్‌ను నక్సలైటని నమ్మించడం కష్టం కాబట్టి అతన్ని శవాన్ని పట్టుకెళ్లలేదు, మరణాన్నీ ప్రకటించలేదు.

అక్టోబర్ 1న గొంపాడు, చింతగుప్ప, నులకతోగు, వెలిపొచ్చా, బండారుపొదరు గ్రామాలపై పోలీసులు దాడి చేశారు. గొంపాడు ఇక్కడ కొనసాగుతున్న విప్లవోద్యమ రాజకీయాలతో బలంగా ప్రభావితమైన గ్రామం. కాబట్టి ప్రజలను విప్లవోద్యమానికి దూరం చేయడం కోసం భయోత్పాతం సృష్టించే లక్ష్యంతో ఇక్కడ దాడి జరిగింది. వింజరం పోలీస్ క్యాంపు బెజ్జి, కుంట పోలీస్ స్టేషన్ల నుంచి నాలుగు బ్యాచ్‌లుగా (600-800) వచ్చిన బలగాలు ఈ వూరిపై దాడి చేశాయి. పోలీసులు దాడిచేసిన రోజు ఈ ఊళ్లో ప్రజలు ఏదో పండుగ జరుపుకుంటున్నారు. పండుగ కోసం చుట్టుపక్కల గ్రామాల నుండి ఈ ఊరికి బంధువులు కూడా వచ్చారు. ఆరోజంతా అందరూ సంబరంగా ఆటపాటలతో గడిపారు. ఆ సంబరాలు ముగిసీ ముగియకముందే ఈ ఊరిపై దాడి జరిగింది. ఈ సందర్భంగా పోలీసులు జరిపిన కాల్పుల్లో ఈ గ్రామానికి చెందిన మాడివి బజార్ (40), మాడివి సుబ్బా (35), మాడివి ముత్తి (10), మాడివి ఎంకా (50), సోయం సుబ్బా (20), సోయం జోగి (18), కర్టెం కన్నీలు మరణించారు. వీరిలో సోయం సుబ్బా, సోయం జోగిలు నూతన దంపతులు. వాళ్ల పెళ్లయి నెలకూడా దాటలేదు. పెళ్లి సంబరాలు పాతపడకముందే వీళ్ల జీవితాలు తెల్లారిపోయాయి. కాగా కర్టెం కన్ని చంటిబిడ్డ తల్లి. ఈ కాల్పుల్లో ముత్తి అనే పదేళ్ల పసిపాప కూడా కనుమూసింది. పసిపిల్లలా, ముసలివాళ్లా అనే విచక్షణ లేకుండా కనబడ్డవాళ్లనల్లా కాల్చి చంపిన ఫలితమే ఈ ఘోర కృత్యాలు. ఈ గ్రామస్తులతోపాటు ఈ ఊరికి ఆంధ్రప్రదేశ్‌లోని సరిహద్దు గ్రామమైన గోపాలపురం నుంచి చుట్టపు చూపుగా వచ్చిన మాడివి దేవాల్ కూడా ఈ కాల్పుల్లో మరణించాడు.

చింతగుప్ప మీద చేసిన దాడిలో కర్టెం ముత్తా చనిపోయాడు. అంతేగాక కూనడబ్బా అనే గ్రామం నుండి చింతగుప్పకు చుట్టపు చూపుగా వచ్చిన ముసకి దేవా కూడా మరణించాడు. ఇతను కూనడబ్బాకు సర్పంచ్‌గా వుండేవాడు. వీరితోపాటు వెలుపొచ్చ గ్రామంపై చేసిన దాడిలో కుంజెం అర్లి, నులకతోంగు గ్రామంపై చేసిన దాడిలో ముసాకి మూక మరణించారు.

ఈ దాడిలో కర్టెం కన్నిని పొట్టన పెట్టుకున్న పోలీసులు ఆమె కూతురు తొమ్మిది నెలల పసిపాప పట్ల అత్యంత ఘోరంగా ప్రవర్తించారు. ఈ పాప చేతిని నేల మీద పెట్టి బూటు కాళ్లతో వేళ్లను నలిపివేశారు. ఈ పాప నోటిపై తుపాకి బట్‌తో గుద్దారు. ఫలితంగా పెదవులు

ఈ ఊర్లో చంపిన అయిదుగురు కూడా సంఘాల్లో కానీ, విప్లవ కమిటీల్లోగానీ చురుగ్గా పనిచేస్తున్న వాళ్లు కాదు. అందులోనూ ముగ్గురు వృద్ధులు. ఒకరికి కాళ్లు లేవు, మరొకరికి కండ్లు లేవు. పోలీసులు పట్టుకొని పోవడానికి ప్రయత్నించిన మాడాల్‌కు చెవులు వినబడవు. నక్సల్స్ అణచివేతే గ్రీన్‌హంట్ లక్ష్యమని చెప్పుకుంటున్న ప్రభుత్వాలు ఇటువంటి అమాయకులనూ, వృద్ధులనూ చంపడాన్ని ఎలా సమర్థించుకుంటాయి? ఈ సందర్భంగా మిగతా గ్రామాల్లో చంపిన వాళ్లందరినీ పోలీసులు తీసుకెళ్లారు. కానీ ఈ గ్రామానికి చెందిన వారిని మాత్రం తీసుకెళ్లలేదు. ఏ యూనిఫారాలు తొడిగినా ఈ వృద్ధులను నక్సలైట్లని పత్రికల ముందు బుకాయించలేరు కనుక ఈ శవాలను వదిలేసి వుంటారు.

సెప్టెంబర్ 17న ఈ వూరిపై దాడి జరిగితే అక్టోబర్ 13న మేము ఈ ఊళ్లో అడుగుపెట్టేనాటికి కూడా ఊళ్లో శ్మశాన నిశ్శబ్ధమే ఆవరించి వుంది. ఆనాటి నుండి ప్రజలెవరూ ఊళ్లో వుండడంలేదు. అందరూ అడవిలో చెట్టుకొకరు, పుట్టకొకరుగా వుంటున్నారు. ఈ ఊరు చాలా విశాలంగా వుంది. ప్రతి ఇంటి చుట్టూ మొక్క జొన్న చేలూ, కూరగాయల మొక్కలూ, దట్టంగా అల్లుకున్న సొర, గుమ్మడి, చిక్కుడు పాదులు వున్నాయి. ఏ ఇంటి ముందు నిలబడినా చుట్టూ పచ్చదనం తప్ప మరో ఇల్లు కనబడ్డంలేదు. బహుశా ఎండాకాలం మాత్రమే ఒక ఇంటికి మరో ఇల్లు కనబడుతుందేమో. వీధుల్లో కూడా గుబురుగా రక రకాల పిచ్చి మొక్కలు వున్నాయి. ఒక ఇంటి నుంచి మరో ఇంటికి వెళ్లడానికి సన్నని కాలిబాట మాత్రమే వుంది. ప్రస్తుతం ఈ ఊళ్లో జన సంచారం లేదు కనుక ఆ సన్నని దారికి ఇరువైపులా వున్న మొక్కలు అల్లుకుపోయి అసలు దారే లేకుండా అయింది. మేము చాలా చోట్ల అల్లుకున్న ఆ మొక్కలను బలవంతంగా విడదీస్తూ ముందుకు వెళ్లవలసి వచ్చింది. ఒక గ్రామ కమిటీ సభ్యుడి సహాయంతో మేము కాలిన ప్రతి ఇల్లునూ చూశాం. చుట్టూ ఆవరించిన పచ్చదనం నడుమ కాలిన బూడిద, బొగ్గుల్లా మారిన ఆ ఇండ్లు అత్యంత అసహజంగా పచ్చని పంట పొలాల మధ్య వుండే దిష్టి బొమ్మల కంటే వికారంగా వున్నాయి.

మేం అలా కాలిన ఇళ్లన్నీ చూసి ప్రస్తుతం ఊరి ప్రజలు తలదాచుకుంటున్న ఒక చోటికి వెళ్లాం. ప్రజలంతా మొత్తంగా అయిదుచోట్ల తలదాచుకుంటున్నారు. జుడుం దాడి ఎప్పుడయినా జరగవచ్చు అనేదానితో ఇదివరకే కొన్ని పాకలు వేసుకొని వున్నారు. ఆ పాకల్లో ప్రస్తుతం తలదాచుకుంటున్నారు. ఒక పాకలో మూడు, నాలుగు కుటుంబాలు వుంటున్నాయి. మేము వెళ్లేప్పటికి చీకటిపడింది. మేము వెళ్లి వాళ్లతో మాట్లాడి, వాళ్లదగ్గరే అన్నం తిని పడుకుండిపోయాం. అప్పుడు గమనిస్తే ఆ చిన్న పాకలో చంటి పిల్ల తల్లులు, పిల్లలు, ముసలి వాళ్లు పడుకున్నారు.

ఇక మిగతావాళ్లంతా ఆరుబయట నేలమీదే పడుకున్నారు. ఒక దుప్పటినో, లుంగీనో నేల మీద పరుచుకొని పడుకున్నారు. చాలా మందికి కప్పుకోవడానికి ఏమీ లేవు. నిజానికి ఇక్కడి ప్రజలు దాదాపుగా మంచాల్లోనే పడుకుంటారు. కానీ వూళ్లు వదిలేసి అడవిలోకి వచ్చిన వాళ్లకి మంచాలెలా వుంటాయి? ఇళ్లు కాలిపోయినవారి బట్టలూ, దుప్పట్లూ కూడా కాలిపోయాయి. కనుక కట్టుకోవడానికీ, కప్పుకోవడానికి ఏమీ లేని పరిస్థితి. అంతేకాదు ఆ పాకలకు చుట్టూ గోడలూ, తలుపులు ఏమీ వుండవు కనుక అన్నం గిన్నెలను ఉట్టిమీద కాకుండా ఆదమరచి కింద పెట్టేస్తే కుక్కలు తింటున్నాయనీ, అన్నాన్నేగాక మూటగట్టి పెట్టుకున్న బియ్యాన్ని కూడా తినేస్తున్నాయని వాళ్లు ఆవేదనగా చెప్పుకున్నారు. సాధారణంగా ఈ ప్రాంతంలో వ్యవసాయపు పనులు వున్న సమయంలో నిద్రలేచి అందరూ పనులకు వెళ్లిపోతారు. ఎక్కువ మంది వున్న ఇంట్లో ఎవరో ఒకరు వుండి వంటా వగైరా పనులు చేస్తారు. కానీ మేమక్కడ రాత్రి పడుకొని ఉదయం లేచి ఇంకా మరికొందరితో మాట్లాడే పనిలో పడ్డాం. ప్రజలెవరూ ఉదయాన్నే లేచి పనులకు వెళ్లడం కనిపించలేదు. ఆడవాళ్లు ఉదయం లేచి వంట చేశారు. తొమ్మిది గంటలకల్లా ఇంటిల్లిపాది తినడం మొదలుపెట్టారు. 'పొద్దున్నే లేచి పనులకు వెళ్తారు కదా' అని అడిగితే ఊళ్లో వుంటే అలాగే చేసేవాళ్లం. ఎవరో ఒకరు వుండి మిగతా పనులు చేసేవాళ్లు. కానీ ఇప్పుడు ఎవరో ఒకరు వుండి పనులు చేసుకునే పరిస్థితి లేదు కదా? ఒకరే వుండాలంటే భయం. అంతేకాదు వండిపెట్టి ఏ నీళ్లకో వెళితే కుక్కలు తింటాయని భయం. కాబట్టి వంట చేసుకొని అందరం తిని, ఎక్కడివక్కడ సర్దేసుకొని పనులకు వెళ్తున్నాం' అని అన్నారు. ఇలా ఇళ్లనూ, గ్రామాలనూ, స్థిర నివాసాలను కోల్పోయి ఈ ప్రజలు ఎన్నెన్ని అవస్థలు పడుతున్నారో! నక్సలైట్ ప్రాబల్యం వున్న ప్రాంతాల్లో అభివృద్ధి పథకాలు చేపట్టాలని ప్రభుత్వం మాట్లాడుతోంది. అది ఎటువంటి అభివృద్ధిని చేపట్టదల్చుకుందోగానీ ఇక్కడ జరుగుతున్నది మాత్రం ప్రజలను నిర్వాసితులను చేయడం, వాళ్ల ఉపాధిని నాశనం చేయడం, వాళ్ల తిండి గింజలనూ, కట్టు బట్టలను కూడా కాల్చి బూడిద చేయడం, చరిత్ర గతిలో ప్రజలు సాధించుకున్న అభివృద్ధిని విధ్వంసం చేయడం. మరి ప్రభుత్వం చెప్తున్న అభివృద్ధికి అర్థం ఏంటి? అది ఎటువంటి అభివృద్ధిని చేపట్టదల్చుకుంది? ప్రజల సర్వస్వాన్ని నాశనం చేసి వాళ్లను బికారులుగా మార్చి ఆ తర్వాత వాళ్లకు ఎంగిలి మెతుకులు విదిల్చడమే అది చెప్పుకుంటున్న అభివృద్ధికి అర్థమా?

గచ్చంపల్లి నుంచి మేం గట్టపాడుకు వెళ్లాం. ఈ ఊరిపై 17న ఉదయం 10, 11 గంటల సమయంలో దాడి జరిగింది. వెంటనే ఈ గ్రామ ప్రజలు కూడా ఊరును వదిలేశారు. మేము అక్టోబర్ 14న ఈ వూరికి వెళ్లేనాటికి దాదాపు 40 శాతం ప్రజలు మాత్రమే ఊళ్లో వుంటున్నారు.

దాడిచేస్తే ప్రతీకారంగా పోలీసులు దొరికిన ప్రజలను చంపారని కొన్ని పత్రికలు రాశాయి. నక్సలైట్లు పోలీసులను చంపకపోతే, పోలీసులు ప్రజలను చంపకపోదురేమో అనే అభిప్రాయాన్ని ప్రజల్లో కల్పించడం ఇది. నిజానికి నక్సల్స్ మొదటే పోలీసులను చంపినప్పటికీ ప్రతీకారంగా ప్రజలనైనా, నక్సలైట్లనయినా చంపే అధికారం పోలీసులకు చట్ట ప్రకారం లేదన్న విషయాన్ని కాసేపు పక్కనపెట్టినా పోలీసులు ఈ గ్రామాలపై దాడి చేసి రక్తపాతాన్నీ, భయోత్పాతాన్నీ సృష్టించి తిరిగి వెళ్తున్న సమయంలో మాత్రమే మావోయిస్టులకూ, పోలీసు బలగాలకు ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎదురుకాల్పుల్లోనే అధికారులతో సహా ఆరుగురు పోలీసులు చనిపోయారు.

ఇవన్నీ మేం ప్రత్యక్షంగా మృతుల కుటుంబ సభ్యులను, బాధితులను కల్సి మాట్లాడి సేకరించినవి. అయితే ఈ క్రమంలో మేం ఈ మధ్య జరిగిన ఇటువంటి మరెన్నో దారుణ ఘటనలను ఈ ప్రజల ద్వారా విన్నాం. మేం ప్రత్యక్షంగా బాధితులను కలువకపోయినా మేం విన్నవాటిని సంక్షిప్తంగా ఇక్కడ చెప్పాలనుకుంటున్నాం.

సల్వాజుడుం పేరుతో దండకారణ్య విప్లవోద్యమాన్ని అణచివేయడానికి పెద్ద ఎత్తున పథక రచన చేసి విఫలమైన తర్వాత మరింత పెద్ద ఎత్తున వివిధ రాష్ట్రాల మధ్య సమన్వయంతో దేశవ్యాప్తంగా దాడిని ప్రారంభించాయి పాలకవర్గాలు. గ్రీన్ హంట్‌లో భాగంగా మొట్ట మొదట బీజాపూర్ జిల్లాలోని మిర్తూర్ ఏరియాలో మూడు, నాలుగు రోజులపాటు ఆపరేషన్ చేపట్టారు. ఈ ఆపరేషన్‌లో వెచ్చెం, ఔక్యం, ఊరెం గ్రామాల మీద దాడులు చేశారు. ఆగస్టు 10న సంతకు వెళ్తున్న ఆరుగురిని వెచ్చం ఔక్యం గ్రామాల మధ్య కాల్చి చంపారు. వీరిలో వెచ్చం గ్రామానికి చెందిన ఓయం సాగర్(30), ఔక్యం గ్రామానికి చెందిన తెలుగు పండ్రాల్(25), ఇదే గ్రామానికి చెందిన హప్క లింగు(25), ఏటెపాడు గ్రామానికి చెందిన తాతి లక్కు(25), ఇదే గ్రామానికి చెందిన తాతి ఐతు(45), తిమ్మేనార్ గ్రామానికి చెందిన కారం సోమ్లి(16)లు వున్నారు. ఇందులో కారం సోమ్లి ఒక్కతే దళ సభ్యురాలు. మిగతా వాళ్లంతా అమాయక గ్రామీణులే. సోమ్లి కూడా పోలీసులకు దొరికిన సమయంలో సాధారణ దుస్తుల్లో నిరాయుధంగా వుంది. ఆమెను అరెస్టు చేసే అన్ని అవకాశాలు వున్నప్పటికీ పోలీసులు దారుణంగా కాల్చి చంపారు.

సెప్టెంబర్ 7న దంతెవాడ జిల్లాలోని దువ్వల్‌కర్క గ్రామంలో కుంజం భీమాను కాల్చి చంపారు. సెప్టెంబర్ 10న జేగురుగొండ ఏరియాలోని గొల్లగూడెం గ్రామంపై దాడిచేసి సోడి సన్నాల్ (25), సోడి భీమాల్ (30), సోడి ఐతే (30), మాడివి దేవాల్ (50)లను కాల్చి చంపారు. ఇందులో మాడివి దేవాల్ మృతదేహాన్ని చంపిన చోటే వదిలేసి మిగితా ముగ్గుర్ని పట్టుకెళ్లి

మీడియాలో కూడా ప్రసారం అవుతుంది. సామాన్య ప్రజలు అంత్యక్రియలు చేసిన ప్రదేశంలో ఒక గోరీనో, ఆదివాసీలు కనీసం ఒక రాయినో పాతుకుంటారు. ఆ గోరీని, ఆ రాయిని అప్పుడప్పుడు చూసుకుంటారు. నలుగురికీ చెప్పుకుంటారు. కానీ ఈ ప్రజలకు తమ వాళ్లు ఎక్కడ మట్టిలో కలిసారో తెలియనే తెలియదు. ఈ పేద ప్రజలు మట్టిలో కలిసిపోయిన స్థలాలను స్మారక కేంద్రాలుగా మార్చక్కరలేదు. పలువురు వెళ్లి పుష్పగుచ్ఛాలు వుంచక్కర్లేదు. కానీ కనీసం అప్పుడప్పుడు తమ ఆత్మీయులు చూసుకోవడానికి కూడా వీల్లేకుండా చేయడం ఎంత అమానుషత్వం?

నిజానికి తమ వాళ్లను ఆఖరి చూపు చూసుకోవడం అనేది ఏదో భావోద్వేగమో మరొకటో కాదు. అది చట్ట ప్రకారం ప్రతి ఒక్కరికీ సంక్రమించాల్సిన హక్కు. గుర్తు తెలియని వాళ్లు చనిపోయినప్పుడు సహితం ఆ శవాలను గుర్తించేలా పత్రికల్లో ఫోటోలు ప్రచురించాలి. ఈ శవాలను బంధువులు గుర్తించి తీసుకెళ్లే విధంగా అన్ని చర్యలూ తీసుకోవాలి. ఇది చట్ట ప్రకారం పోలీసులు విధిగా నిర్వర్తించాల్సిన విషయం. కానీ ఇక్కడ గుర్తు తెల్సినవాళ్లనే గుర్తు తెలియని వాళ్లుగా ప్రకటించి హడావుడిగా మట్టిలో కల్పి ప్రజల హక్కులను కాలరాస్తున్నారు.

చట్ట, న్యాయ పరిరక్షణే తమ లక్ష్యమని చెప్పుకునే కోర్టులు కూడా ఇటువంటి విషయాల్లో కళ్లూ, చెవులు మూసుకుంటున్నాయి. ఈ బాధిత పేద ప్రజలు తమంతట తాము కోర్టులకు వెళ్లకపోయినా కోర్టులు ఈ విషయంలో జోక్యం చేసుకోవచ్చు. ప్రభుత్వాలకు ఇబ్బంది కల్గని ఎన్నో సందర్భాల్లో ఇలా కోర్టులు జోక్యం చేసుకున్న దాఖలాలు వున్నాయి కూడా.

చిన్న చిన్న విషయాలనే సెన్సేషనల్‌గా మార్చి అసలు ఏమీ లేనిచోట కూడా వార్తలను సృష్టించి ప్రజల దృష్టినంతా ఆకర్షించే ప్రసార మాధ్యమాలు ఇటువంటి ఎంతో దారుణ విషయాలపట్ల, ప్రజల దృష్టికి నిజంగా తీసుకెళ్లాల్సిన విషయాలపట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తున్నాయి, వాస్తవాలను మరుగుపరుస్తున్నాయి, లేదంటే వక్రీకరిస్తున్నాయి.

మావోయిస్టుల అణచివేత పేరుతో ప్రభుత్వం తలపెట్టిన గ్రీన్‌హంట్‌లో భాగంగా ఒకరోజు చేపట్టిన చిన్న ఆపరేషన్‌లో పోయిన ప్రాణాలు, జరిగిన విధ్వంసం, తిన్న దెబ్బలు, గాయపడిన హృదయాలు, కోల్పోయిన హక్కులు... ఇవన్నీ! పట్టుకొని అత్యంత పాశవికంగా చేసిన ఈ హత్యలన్నింటినీ ప్రభుత్వం ఎన్‌కౌంటర్ మరణాలుగా ప్రకటించింది. గ్రీన్ హంట్ పేరుతో అమాయక ఆదివాసీలను ప్రభుత్వం క్రూరంగా వేటాడుతోంది. ప్రభుత్వం ప్రకటించినదాన్నిబట్టి మొదట ఎన్‌కౌంటర్‌లో నక్సలైట్లు మృతిచెందినట్టుగానే పత్రికలు రాసినప్పటికీ వాస్తవాలు తెలిసిన తర్వాత చనిపోయినవాళ్లు అమాయక గ్రామీణులని రాసాయి. అయితే నక్సలైట్లు పోలీసుల మీద

వాళ్లు కూడా పగలు వండుకొని తిని రాత్రి అడవిలోకి వెళ్తున్నారు.

ఈ ఊళ్లో పద్దం దేవాల్ (25), సోడి మాసాల్ (20), దూది పొజ్జాల్ (15)లను పోలీసులు కాల్చి చంపారు.

దేవాల్ తల్లి పేరు సోమ్జి, తండ్రి జోగాల్, భార్య దేవే, నాయనమ్మ భీమె. సంవత్సరం దాటని చిన్న పాపకు తండ్రి అతను.

దేవాల్ వీధిలో పోలీసుల చేతికి చిక్కాడు. దేవాల్‌తోపాటు మాసాల్ కూడా పోలీసులకు దొరికాడు. వీళ్లిద్దరూ పోలీసుల చేతిలో పద్దం మాసాల్ తల్లి చూసింది. ఈ విషయం దేవాల్ భార్య దేవేకు ఆమె చెప్పింది. వెంటనే దేవాల్ భార్య చంటి పాపను చంకలో వేసుకొని బయల్దేరింది. అప్పటికి పోలీసులు దేవాల్, మాసాల్, పొజ్జాల్‌లను తీసుకొని తిరుగుమొఖం పట్టారు. వాళ్ల వెనకాలే దేవే బయల్దేరింది.పోలీసులు వెళ్తూ వెళ్తూ ఊరు బయట ఆగారు. పట్టుకున్న ముగ్గుర్ని అక్కడ కూర్చోబెట్టారు. దేవే అక్కడికి వెళ్లింది. ఆమెను చూసిన భర్త పాపను దగ్గరకు తీసుకురమ్మన్నాడు. బిడ్డను తీసుకెళ్లి భర్త చేతికిచ్చి పోలీసులతో 'పని చేసుకొని బతికే నా భర్తను ఎందుకు తీసుకొచ్చారు? అతను ఏం చేశాడు?' అని ప్రశ్నించింది. బదులుగా పోలీసులు గ్రామంలోని కమిటీ వాళ్ల ఆచూకిని చెప్పమన్నారు ఆమెను. 'నాకు ఎవరూ తెలియదు, నా భర్తను వదలండి' అంటూ భర్తను చేయి పట్టి లేపింది. పాపాయిని ఎత్తుకుని అతను లేచి నిలబడ్డాడు. పోలీసులు పాపతో సహా అతన్ని తోసేసారు. ఇంతలో దేవాల్ నాయనమ్మ భీమే దాదాపు 60 ఏళ్ల వృద్ధురాలు అక్కడికి వచ్చింది. 'నా మనవడిని తీసుకుపోనివ్వను' అంటూ పోలీసుల చేతుల్లోంచి తన మనవన్ని లాక్కురావడానికి పెనుగులాడింది. పోలీసులు నెట్టివేస్తే పాప కింది పడింది. పాప మీద తండ్రి పడ్డాడు. అతనిమీద నాయనమ్మ పడింది. 'నా మనవడిని మీరు తీసుకపోతే నన్ను చూసుకునే వాళ్లెవరూ, మాకు కష్టం చేసి పెట్టేవాళ్లు ఎవరు' అంటూ మనవడి నడుమును వాటేసుకుంది భీమె. దేవాల్ కూడా నాయనమ్మ నడుంను గట్టిగా చుట్టేసుకున్నాడు. ఇద్దర్నీ విడదీస్తూ పోలీసులు విచక్షణా రహితంగా ముడతలు పడిన శరీరంతో వంగిపోయి సన్నగా వున్న ఆ వృద్ధురాలిని తుపాకీ మడమతో, కర్రలతో ఇష్టమొచ్చినట్టుగా కొట్టారు. ఆమెను నేల మీదికి కుదేస్తూ మళ్లీ లేపడం మళ్లీ కుదెయ్యడం ఇలా అనేకసార్లు చేశారు. అయినా ఆ వృద్ధురాలు 'నన్ను చంపితే చంపండి కానీ నా మనవడిని తీసుకువెళ్లడానికి వీల్లేదు' అని గట్టిగా మాట్లాడింది. 'మేం తీసుకెళ్లం ముసలిదానా, మాకు దారి చూపించి వస్తాడు' అని పోలీసులు అంటే 'లేదు అతన్ని ఎక్కడికీ తీసుకెళ్లవద్దని భార్యా, నాయనమ్మ మాట్లాడారు. అతని మెడకు గుడ్డకట్టి కొంచెం దూరం ఈడ్చుకుంటూ వెళ్లారు. కిందబడిన పాపను చంకన వేసుకొని 'నా భర్తను అలా ఎందుకు ఈడ్చుకెళ్తున్నారు? నా భర్త

ఏమన్నా కుక్కనా' అంటూ దేవే కోపంగా మాట్లాడింది. దాంతో పోలీసులు అతని మెడకు కట్టిన గుడ్డను తీసి మోచేయి పైన కట్టారు. దేవే వెళ్లి కోపంగా ఆ గుడ్డను విప్పేసింది. ఇంతలో దేవాల్ వాళ్ల అమ్మ వచ్చింది. ఆమె కూడా కొడుకును వదిలేయమని పోలీసులను అర్థించింది. దేవాల్‌కు తండ్రి వున్నాడు. అయినప్పటికీ పోలీసుల మనసు కరుగుతుందేమోననే ఆశతో 'నేను విధవరాల్ని, నా కొడుకును కూడా తీసుకెళ్తే మేము ఎలా బతకాలి' అని ప్రాధేయపడింది. అయినా ప్రయోజనం లేకపోయింది. బందీలను తీసుకొని పోలీసులు అక్కడి నుంచి కదిలి ముందుకు సాగారు. వీళ్లు ముగ్గురు అలాగే వెంటబడి వెళ్లారు. ఒకచోట పోలీసులు ఆగి అన్నం వండుకొని తిన్నారు. అక్కడ ముగ్గురు బందీలను కూర్చోబెట్టారు. మాసాల్ చేతులను వెనక్కి విరిచి కట్టారు. కానీ దేవాల్, పొజ్జాల్‌లను చేతులు కట్టేయకుండానే కూర్చోబెట్టారు. అయితే వాళ్ల చుట్టూ పోలీసులు నిలబడ్డారు. ఆ సమయంలో దేవాల్ 'పాలెం వరకు వచ్చి చూడండి అమ్మా' అన్నాడు దీనంగా. పోలీసులు తిని బయల్దేరే వరకు దేవాల్‌ను విడిచిపెట్టమని అడుగుతూ ఈ ముగ్గురు మహిళలు అక్కడే వున్నారు. అన్నం తిని పోలీసులు బయల్దేరుతుంటే వీళ్లు మళ్లీ వాళ్ల వెంటే వెళ్లారు. పోలీసులు వాళ్లను రావద్దని బెదిరించారు. తుపాకులు వాళ్లకు గురిపెట్టారు. అయినా వాళ్లు వెనుదిరుగలేదు. 'దేవాల్‌ను ఎక్కడికి తీసుకెళ్తే మేము అక్కడికి వస్తాం. ఆయన్ను వదిలిపెడితేనే మేము వెనుతిరిగి పోతాం' అని కచ్చితంగా చెప్పారు. దానితో ఒక బ్యాచ్ పోలీసులు ఆగిపోయి ఈ మహిళల మీదికి రాళ్లూ, మట్టి పెడ్డలు విసురుతూ ఉండిపోయారు. మరో బ్యాచ్ పోలీసులు బందీలను లాక్కుపోయారు. చేతిలో చంటిబిడ్డ కూడా వుండడంతో ఇక ఈ మహిళలు వెనక్కి తిరిగి పోయారు. 'మేం ముగ్గురమే కొట్లాడాం. బందీలుగా పట్టుబడ్డ మూడు కుటుంబాల వాళ్లం కలిసి కొట్లాడితే ప్రయోజనం వుండేదేమో' అంది దేవాల్ నాయనమ్మ.

ఇంటికి వచ్చాక తల్లి మనసు నిలవక మళ్లీ వెళ్లింది. కానీ ప్రయోజనం లేకపోయింది. తర్వాత రోజు ఈ ముగ్గురు మహిళలూ, మాసాల్, పొజ్జాల్‌ల కుటుంబీకులూ, మరికొందరు గ్రామస్తులు కల్సి కిష్టారం పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. అక్కడున్న పోలీసులు మాకు ఏమీ తెలియదన్నారు. కానీ అప్పటికే అక్కడి నుండి బందీలను తరలించారన్న విషయం వీళ్లకు అనధికారికంగా తెలిసింది. 20వ తేదీన వీళ్లంతా కలిసి కుంటకు వెళ్లారు. అప్పటికే ఎవర్నో చంపి బొంద పెట్టారనీ, వాళ్ల ద్వారా వీళ్ల ద్వారా వీళ్లకు తెల్సింది. అక్కడే వున్న పత్రికా విలేఖరులు మృతుల ఫోటోలను కూడా చూపించారు. కొందరి మొహాలు తేలికగా గుర్తుపట్టే విధంగా లేవు. వంటి మీది చొక్కాలను చూసి గుర్తుపట్టగలిగారు. ఇక చేసేదేమీ లేక ఏడ్చుకుంటూ వీళ్లు తమ గ్రామానికి చేరుకున్నారు.

పద్దం దేవాల్ ఇంటికి పెద్ద కొడుకు. దూది పొజ్జాల్ (15) దేవే-జోగాల్‌లకు పెంపుడు కొడుకు.

వాళ్లకోసం ఎదురుచూసినట్టుగా చనిపోయిన వాళ్లకోసం ఎదురుచూస్తూ అడమాల్ భార్యలాంటి వాళు ఎలా గుండె దిటవుపర్చుకోగలరు? కనీసం శవాలనయినా ఇవ్వండి అని ఈ మృతుల బంధుమిత్రులంతా అర్థించారు, ఆక్రోశించారు. ఆ అర్థింపులో, ఆక్రోశంలో కనీసం ఆఖరి చూపులన్నా తమకు దక్కాలనే తపన వుంది. తమవాళ్లకు, తమ మధ్య, తమ సాంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు జరగాలనే ఆకాంక్ష వుంది. రాజకీయ నాయకులు, డబ్బున్నవాళ్లు ప్రమాద ఘటనల్లోనో, మరో రకంగానో చనిపోయి ముక్కలు చెక్కలయిపోతే కూడా ఆ ముక్కలను – ఖచ్చితంగా వాళ్లవో కావో తెలియకపోయినా– ఏరుకొని ఏసీ బాక్సుల్లో పెట్టి, ప్రత్యేక విమానాల్లో తీసుకొచ్చి ఆ మాంసం మూటను ప్రజల సందర్శనార్థం వుంచుతున్నారు. ఆ మాంసం ముక్కలకు కూడా ఆర్భాటంగా అంత్యక్రియలు జరుపుతున్నారే కానీ ఈ ముక్కలను ఇక్కడే మట్టిలో కప్పేసిపోతే ఏమైతదిలే అనుకోవడంలేదు. పేదవాళ్లయినంత మాత్రాన, రాజ్యానికి అప్రియమైన వాళ్లయినంతమాత్రాన వీళ్ల శవాలు అనాధలుగా మట్టిలో కలిసిపోవాలా? ఈ శవాలను ఆఖరిగా వాళ్ల ఆత్మీయులు చూసుకోనవసరంలేదా? తమ వాళ్లచేత పిడికెడు మట్టి వేయించుకునే అర్హత ఈ శవాలకు లేదా?

అడమాల్ శవం కోసం వెళ్తున్నప్పుడు మధ్య దారి నుంచి అతని భార్య కుంటలో వున్న ఆమె బంధువుకు ఫోన్ చేసింది. 'తీసుకొచ్చిన వాళ్లను చంపేశారనీ, బొందకూడా పెట్టారేమోనని' ఆ బంధువు తెలియజేశాడు. అప్పుడామే ఒకవేళ పోలీసులు ఇంకా బొంద పెట్టకపోయివుంటే తాము వచ్చేవరకు ఎలాగూ శవాన్ని వుంచరు కనుక ఎవరితోనైనా చెప్పి మంచిగా బొంద పెట్టించమని అర్థించింది. అలా బొందపెట్టిన వారికి తాము వచ్చాక ఏమన్నా ఇస్తామని కూడా చెప్పింది.

ఇక్కడ అడమాల్ భార్య శవాన్ని తెచ్చుకోలేకపోయినా, తమ మధ్య అంత్యక్రియలు జరుగకపోయినా ఏదో విధంగా ఎవరో ఒకరిద్వారా తన భర్తకు మంచిగా, ఒక మనిషికి జరిగినట్టుగా అంత్యక్రియలు జరగాలని కోరుకోవడం చూస్తే కూడా మనుషులు అంత్యక్రియలకు ఇచ్చే ప్రాధాన్యత అర్థమవుతుంది.

మనుషులను దహనం చేసిన, ఖననం చేసిన స్థలాలకూ ప్రాధాన్యత వుంటుంది. చనిపోయినవాళ్లు 'గొప్ప'వాళ్లయితే చనిపోయిన స్థలాలూ, ఖననమో, దహనమో చేసిన స్థలాలూ పెద్ద పెద్ద పార్కులుగా, పర్యాటక క్షేత్రాలుగా మారుతాయి. అలా మార్చడం కోసం అవసరమయితే ఎంతమంది సామాన్య ప్రజలనైనా నిర్వాసితులను చేస్తారు. ఆ సమాధులను పలువురు సందర్శిస్తారు. పుష్పగుచ్ఛాలు వుంచుతారు. ఘనంగా నివాళులర్పిస్తారు. ఈ తతంగమంతా

మనిషిని చంపి అతని వస్తువులనయినా తమకు జ్ఞాపికలుగా మిగల్చలేదనే ఆవేదన ఆమె గొంతులో ధ్వనించింది. గాంధీ వాడిన వస్తువులను వేలం వేయడం దేశానికే అవమానమనీ, వాటిని అమూల్యమైన దేశ సంపదగా భద్రపర్చాలని దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. అడమాల్, దేవాల్, పొజ్జాల్, శనేష్, మాసాల్, సిన్నాల్ వంటి వాళ్లు గాంధీ అంత 'గొప్పవాళ్లు' కాకపోవచ్చు. వీళ్లు వాడిన వస్తువులు దేశసంపద కాకపోవచ్చు. కానీ వాళ్లను కన్నవారికీ, కట్టుకున్నవారికీ, కన్న పిల్లలకూ, స్నేహితులకూ, బంధువులకు ఆ వస్తువులు అమూల్యమైనవీ, భద్రపర్చుకోవల్సినవి కావా?

'కొడుక్కు చిన్నప్పుడే పెళ్లి చేశాను. వాళ్లకు పిల్లలు పుట్టలేదు. వాళ్లనే పిల్లలుగా చూసుకుంటున్నా. వాడు ఇప్పుడు పోయాడు' అంది అడమాల్ తల్లి ఎంతో ఆవేదనగా. అంతేకాదు 'చంపితే ఇంటి దగ్గరే చంపేసి పోవాలి, నేను ఏడ్చి పారేసుకునేదాన్ని. తల్లిదండ్రులు లేనట్టు చేశారు నా కొడుకుని' అంటూ కన్నీళ్లు తుడ్చుకుంది. 'చంపితే చంపారుగానీ ఇక్కన్నే పారేసిపోతే అయ్యేది, అలా తీసుకెళ్లిపోయారు. చనిపోయినట్టు ఏ గుర్తూ లేదు. ఏదో ఊరికి పోయినట్టే అనిపిస్తోందిగానీ చనిపోయినట్టు అనిపించడంలేదు. ఎలా మర్చిపోవడం?' అని అడమాల్ భార్య జీరగొంతుతో తన ఆవేదనను మాతో పంచుకుంది.

మావాళ్లను ఎందుకు చంపుతున్నారు? అలా చంపే హక్కు పోలీసులకూ, ప్రభుత్వాలకు ఎక్కడిదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇలా ప్రశ్నించాలి కూడా. కానీ అడమాల్ తల్లీ, భార్య వంటి వాళ్లు 'పోనీ చంపుతే చంపండిగానీ అనాథ శవాలుగా చేసే హక్కు పోలీసులకు ఎక్కడిది' అని ప్రశ్నిస్తున్నారు. ఈ ప్రశ్న మనసంటూ వున్న ఎవరినైనా మెలిపెడుతుంది. 'పోనీ చంపుతే చంపనీ' అని ప్రజలు మాటవరుసకైనా అన్నారంటే... ఎవరో తమకు తెలియనివాళ్లని చంపితే చంపనీ అంటున్నారా, వేరే దేశం వాళ్లని చంపుతే చంపనీ అంటున్నారా, తమ శత్రువులను చంపితే చంపనీ అంటున్నారా? లేదే! కన్న కొడుకును, తన ప్రేమను రంగరించి పెంచుకున్న కొడుకును, పిల్లల్ని కని తన వంశాన్ని నిలబెడుతాడని ఎదురుచూస్తున్న కొడుకును, చివరి దశలో తనకు అండగా వుంటాడనీ, తనకు అంత్యక్రియలు చేస్తాడని ఆశలు పెట్టుకున్న కొడుకును, నూరేళ్లూ తనతో నడవాల్సిన భర్తను తన జీవితంలో సగభాగాన్ని పోనీ చంపితే చంపనీ అని అంటున్నారంటే ప్రజల్ని అణచిపెట్టడం, అందులో భాగంగా విచక్షణారహితంగా చంపడం రాజ్య సహజ లక్షణంగా ఈ మహిళలు ఎంత స్పష్టంగా అర్థం చేసుకున్నట్టు!

చచ్చిపోయినవాళ్లతో మనమూ చచ్చిపోలేం. ఏడుస్తూ కూచుంటే బతుకు జరగదు. వాళ్లిక లేరు. వాళ్లిక రారు అని గుండె దిటవు పర్చుకొని పోయినవాళ్ల బాధ్యతలను స్వీకరించాలి. అప్పుడే ఇల్లూ, పిల్లలూ, కుటుంబం, సమాజం అన్నీ మళ్లీ ఏదోమేరకు గాడిలో పడతాయి. కానీ పొరుగూరికి వెళ్లిన

ఈ దంపతులకు ఆడపిల్లలు వున్నప్పటికీ మగ పిల్లవాడు లేడనేదానితో జోగాల్ తమ్ముడి కొడుకును చిన్నప్పుడే పెంపకానికి తెచ్చుకున్నారు. పోలీసులు తమ ఊరికి వస్తున్నారని పొలం పనిలో వున్న పొజ్జాల్‌కు తెలిసి తన రేడియో, సైకిల్, డబ్బులు వగైరాలను దాచుకుందామని ఇంటికి పరిగెత్తాడు. గబ గబా కొన్ని బట్టలను మూటగట్టి, డబ్బులను తీసుకొని సైకిల్ మీద బయల్దేరాడు. కానీ పోలీసులకు దొరికిపోయాడు.

కొడుకును పట్టుకున్నారని తెల్సి తల్లి దేవే పాలెం వరకు వెళ్లింది. దేవాల్ తల్లీ, భార్యా, నాయనమ్మ వట్టి చేతులతో తిరిగి వచ్చిన తర్వాతే ఈమె వెళ్లింది. వాళ్లు ముగ్గురు వెళ్లి ప్రయోజనం లేకపోయినా ఇంకా ఏదో ఆశతో ఈమె వెళ్లింది. కానీ ఈమె పాలెం చేరుకునేప్పటికే పోలీసులు అక్కడి నుండి వెళ్లిపోయారు. తర్వాత అందరితోపాటు కిష్టారం, కుంటకు పొజ్జాల్ తల్లిదండ్రులు వెళ్లారు. కానీ తమను పోషిస్తాడనే ఆశతో పెంపకానికి తెచ్చుకొని ప్రేమతో పెంచుకున్న కొడుకు వాళ్లకు దక్కకుండా పోయాడు.

సోడి మాసాల్ నంగీ–ఉంగాల్ దంపతులకు ఏకైక పుత్రుడు. 2005లో పెళ్లయింది. భార్యపేరు ఇడిమే. ఇంకా పిల్లలు లేరు.

పోలీసులు వచ్చేప్పటికి మాసాల్ ఇంట్లో పడుకొని వున్నాడు. భార్య కేకేసి చెప్పింది పోలీసులు వస్తున్నారని. మరొక మహిళ ఎటువైపు వస్తున్నారో చూసి రమ్మని అంది. దానితో మాసాల్ లేచి బయటకు వెళ్లాడు. కొద్ది నిమిషాల్లోనే పోలీసులకు దొరికిపోయాడు. మాసాల్ దేవాల్‌లను పోలీసులు ఒకేసారి పట్టుకున్నారు. వీళ్లిద్దర్ని పట్టుకోవడం మాసాల్ తల్లి పొదల చాటునుంచి స్వయంగా చూసింది. కానీ పోలీసుల ఎదుటపడే సాహసం చేయలేదు. ఆ సమయంలో మాసాల్ తండ్రి లేడు, ఊరెళ్లాడు. ఆయన శనివారం (19వ తేది) ఇంటికి వచ్చేంతవరకు కొడుకును పోలీసులు పట్టుకెళ్లిన విషయం తెలియదు. తండ్రి ఇంట్లో లేకపోయినా తెల్లవారి తల్లి అందరితోపాటు కిష్టారం వెళ్లింది. మాసాల్ భార్య నేనూ వస్తానని పట్టుబట్టింది. కానీ ఆమె అత్త 'నువ్వు వస్తే నువ్వూ అదే బొందలో వుంటావు, వద్దు' అని వారించింది. ఆ తర్వాత రోజు కూడా కుంటకు వస్తానని ఆమె బాగా ఏడ్చింది. కానీ ఆమెను అందరూ వారించారు.

భర్తను పోలీసులు పట్టుకెళ్లినా, ఏమీ చేయలేకపోయిన నిస్సహాయతపట్ల అసహనం ఆమె మాటల్లో వ్యక్తమయింది.

మాసాల్ చెల్లి మాట్లాడుతూ 'అన్నను పోలీసులు పట్టుకున్నప్పుడు పెనుగులాడిన గుర్తులు ఆ

దారిలో వున్నాయి. అవి చెరిగిపోనేలేదు. మేము అతన్ని ఎలా మర్చిపోవాలి? వాటిని చూస్తుంటే మాకు ఎలా మరుపు వస్తుంది? వర్షం పడితేనన్నా ఆ గుర్తులు మాసిపోతాయేమో' అంది విషణ్ణమైన మొహంతో.

వర్షం పడితే నేల మీది గుర్తులు మాసిపోవచ్చుకానీ మనసులోని గాయాలు మానిపోయేదెలా?

ఈ గ్రామానికి చెందిన ముగ్గురి ప్రాణాలను తీసిన పోలీసులు దూది కోసాల్, దూది వుంగాల్ అనే ఇద్దర్ని కొట్టి వదిలేశారు.

ఇక పాలచెలిమ గ్రామం గురించి చెప్పుకుందాం. ఈ గ్రామంలో తునికి సిన్నాల్ (రామకృష్ణ)(35), సోడి శనేష్ (43), దూది అడమాల్ (35)లను పోలీసులు హత్య చేశారు.

ఈ ఊరికి పోలీసులు ఉదయం 10, 11 గంటలకు వచ్చారు. వస్తూనే 16 మందిని (తునికి వీరాల్, వాడేర్ సెంచాల్, వాడేర్ ముత్తాల్, వాడేర్ భీమాల్, పొడియం జోగాల్, వాడేర్ వీరాల్, తునికి శీను, పరిష్క ధర్మాల్, తునికి వెంకటేశ్, తునికి సూరి, వాడేర్ ధర్మాల్, పొడియం కోటేశ్, తునికి చిట్టి, సోడి వీరాల్, సోడి ధర్మాల్, తాతి కామాల్) పట్టుకొని ఒకచోట కుప్పేసి విపరీతంగా కొట్టారు. అందర్నీ తమతోపాటు తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. అయితే వాళ్లందరి తల్లులూ, భార్యలు అక్కడికి వెళ్లి తమవాళ్లను వదిలేయాలని పట్టువిడవకుండా ఆందోళన చేశారు. ఈ మహిళలను పోలీసులు ఎంతగా బెదిరించినా వారు వెనుకడుగు వేయలేదు. తమవాళ్లను తీసుకునే ఇంటికి వెళ్తాంగానీ వట్టి చేతులతో వెళ్లేది లేదని చెప్పారు. 'మావాళ్లు లేకుంటే మాకు కష్టం చేసిపెట్టేవాళ్లు ఎవరు? మమ్మల్ని చూసుకునేవాళ్లెవరు' అని గొడవపడ్డారు. అలా ఉదయం 10, 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మహిళలు పట్టు వదలకుండా అక్కడే వుండిపోయి పోలీసులను కదలనియ్యలేదు. దాంతో పోలీసులు పట్టుకున్నవారినందరినీ వదిలేయక తప్పలేదు. ఇదే బ్యాచ్ ఈ ఊళ్లోని సుఖదేవ్ అనే మావోయిస్టు నాయకుడి స్మారక స్థూపాన్ని కూల్చివేశారు. మొదట వచ్చిన ఈ పోలీసులు ఊరు వదిలిపోతుండగా మరో వైపునుంచి దాదాపు సాయంత్రం 5 గంటలకు ఇంకో బ్యాచ్ పోలీసులు వచ్చారు. వాళ్లు వస్తూ వస్తూనే సిన్నాల్, శనేష్, అడమాల్‌లను పట్టుకున్నారు. ఈ ముగ్గురూ దాదాపు ఒకేచోట దొరికారు. అడమాల్ శనేష్ వాళ్ల ఇంటికి వెళ్లాడు. అక్కడే ఇద్దరూ దొరికిపోయారు. దగ్గర్లోనే తన ఇంటిలోనే సిన్నాల్ దొరికాడు. ఈ ముగ్గుర్ని వెంటనే తమతోపాటు పట్టుకెళ్లిపోయారు.

తునికి సిన్నాల్ (రామకృష్ణ) భార్యపేరు వీరే, తండ్రి రాములు. ఇద్దరు చిన్న పిల్లలు వున్నారు. కొడుక్కు ఎనిమిదేళ్లు. బిడ్డకు సంవత్సరం వయసు వుండవచ్చేమో. ఈ సంఘటన జరిగినప్పుడు భార్య ఊళ్లో లేదు. పుట్టింటికి వెళ్లింది. ఆమెకు 19వ తేదీకిగానీ తెలిసిరాలేదు తన భర్తను

పోలీసులు పట్టుకున్నారని. రాములుకు ఇద్దరే కొడుకులు. పెద్ద కొడుకు సిన్నాలే. చిన్న కొడుకు స్కూల్లో చదువుకుంటున్నాడు. అంటే కష్టం చేసి కుటుంబానికి ప్రధాన ఆధారంగా వున్న కొడుకును ఆయన కోల్పోయాడు. ఆయన దురదృష్టం ఇంతటితో ముగిసిపోలేదు. ఆయన కూతురు ముత్తి, అల్లుడు శనేష్. కొడుకుతోపాటు అల్లుడు శనేష్‌ను కూడా పోలీసులు దారుణంగా హత్య చేశారు. శనేష్‌కు ఇద్దరు పిల్లలు. చిన్నపాప ఇంకా పాలు తాగుతోంది. శనేష్ తల్లి బుద్రి.

అడమాల్‌ను కూడా శనేష్ వాళ్ల ఇంట్లో అతనితోపాటే పట్టుకున్నారు. అడమాల్ తల్లి ఐతే, తండ్రి సుక్‌రామ్, భార్య గంగి. ఏడేళ్ల క్రితం పెళ్లయింది. ఇంకా పిల్లలు లేరు.

వీళ్లను పట్టుకెళ్లిన తెల్లవారి వీళ్ల ముగ్గురి కుటుంబ సభ్యులంతా కిష్టారం వెళ్లారు. ఊరి ప్రజలు వెళ్లొద్దు, వెళ్తే పోలీసులు చంపేస్తారని మాట్లాడారు కానీ 'చంపుతే చంపనీ మేం వెళ్తాం' అని వెళ్లారు.

అక్కడిదాకా వెళ్లారుకానీ పోలీస్ స్టేషన్‌కు దూరంగానే వుండిపోయారు. దగ్గరగా వెళ్లడానికి భయపడ్డారు (ప్రజలను రక్షించడానికే అని చెప్పుకునే 'రక్షక'భట నిలయంలోకి 60 ఏళ్లకు పైగా నడిచిన 'ప్రజాస్వామ్య' వ్యవస్థలో సాధారణ ప్రజలు అడుగుపెట్టడానికే – అదీ వంటరిగా కాదు సామూహికంగానే–భయపడిపోతున్నారంటే ప్రజాస్వామ్యమనే మేడి పండు పొట్టలో ఎంత నియంతృత్వం దాగి వున్నదో అర్థం చేసుకోవచ్చు). అక్కడి వాళ్లెవరో 'ఎవర్నో చంపి శవాలను తెచ్చారనీ, అయితే ఆ శవాలకు మిలిటరీ డ్రెస్సులు వున్నాయనీ, నక్సలైట్లని చెప్తున్నారని' అన్నారు. తమవాళ్లు చొక్కా లుంగీలతో కదా పోలీసులకు దొరికింది. కనుక డ్రెస్సులు వున్నాయంటే తమ వాళ్లు కాదేమో అనుకున్నారు. కానీ పత్రికా విలేఖరులు చూపించిన ఫోటోలను గుర్తుపట్టి గుండెలు బాదుకున్నారు.

గట్టం, పాలచెలిమలలో పట్టుకున్నవారిలో అడుమాల్‌ను మినహా మిగతా అయిదుగురిని నల్లబెల్లి–గొల్లపెల్లి మధ్యన రోడ్డు సమీపంలో చంపారని తెల్సి అక్కడికి వెళ్లి చూశారు. అక్కడ మడుగులు కట్టిన రక్తంతోపాటు మృతుల వంటి మీద ఉండిన బట్టలు పీలికలై పడివున్నాయి. ఆ పీలికలనే తమవారి ఆఖరి జ్ఞాపికలుగా తెచ్చుకున్నారు. అడమాల్‌ను మాత్రం వీళ్లను చంపిన ప్రదేశానికి కొంచెం దూరంలో పైదగూడెం వద్ద చంపేశారు. అక్కడ అతని టవల్ వగైరా పడివున్నాయి. 'కనీసం డ్రాయర్ కూడా వంటిమీద వుంచలేదు. దాన్ని కూడా పీలికలుగా చేసి విసిరేశారు' అని అడమాల్ భార్య ఆవేదనగా చెప్పింది. అంతేకాదు అతని చేతికి గడియారం వుండేదనీ దాన్ని ఏంచేశారో అంది ఆవేదనగా.